నేటి కందం- నేటికి అందం

చందన తాంబూలాదులు
బందుగు లందరి కొసంగి పండిట్ నెహ్రూ
సుందరుడైన ఫిరోజుకు
నిందిరకును పెండ్లి జరిపె నీ దివసమునన్

(26-3-1942 ఇందిరా ఫిరోజ్ ల వివాహం)

-రాధశ్రీ
సెల్:9494481210

నేటి నిజం

తెలుగు దినపత్రిక

చురక

ఆన్ లైన్ జూదాలకు
అడ్డుకట్ట వేయలేరా
చట్టాలను తీసుకొచ్చి
చెల్లుచీటి రాయలేరా
ఆపకుంటే జనం బతుకు
ఆగమయి పోతుందదా
ప్రయత్నిస్తే ప్రభుత్వాలు
పరిష్కారమవుతుందదా

-వేల్పుల నారాయణ
9440433475

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 26-3-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:183 పేజీలు:6 వెల: రూ.1/-

సొరంగం నుంచి మరో మృతదేహం వెలికితీత

అమ్రాబాద్, మార్చి 25:ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో నెల రోజుల కిందట ప్రారంభించిన రెస్క్యూ ఆపరేషన్ పురోగతి సాధించింది. మంగళవారం ఉదయం రెస్క్యూ ఆపరేషన్‌కు వెళ్లిన సిబ్బందికి మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. అయితే ఆ మృతదేహాన్ని వెలికి తీసి మధ్యాహ్నం ఒంటి గంటకు బయటకు తీసుకు వచ్చారు. మృతుడి ఉత్తర ప్రదేశ్‌కు చెందిన మనోజ్ కుమార్‌గా గుర్తించారు. టెన్నల్‌లో ఏఈగా డ్యూటీ చేస్తూ ప్రమాదంలో చిక్కుకున్నారు.

మృతదేహం గుర్తించిందిలా

సహాయక చర్యలు కొనసాగిస్తున్న రెస్క్యూ బృందానికి టీబీఎం శిథిలాల కింద దుర్వాసన రావడంతో తవ్వకాలు చేపట్టారు. మినీ హిటాచి తో తవ్వకాలు చేపడుతుండగా ఆనవాళ్లు గుర్తించారు. దీంతో లోకో ట్రైన్‌లో అధికారులు లోపలకు వెళ్లారు. పూర్తి స్థాయిలో తవ్వకాలు చేపట్టాలని సూచించారు. టీబీఎం శిథిలాలను గ్యాస్ కట్టర్లతో తొలగించి దుర్వాసన రావడంతో స్ప్రే బాటిల్స్ ద్వారా ఉపశమనం పొందుతూ సహాయక చర్యలు కొనసాగించారు. టన్నెల్‌లో ఫ్రంట్ లైన్ నుంచి 30 మీటర్ల దూరంలో గుర్తించారు. శవ పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పురోగతి సాధించిన రెస్క్యూ

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లోని నెలరోజులుగా చేపట్టిన రెస్క్యూ ఆపరేషన్ లో పురోగతి కనిపించింది. నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం దోమల పెంట గ్రామ సమీపంలోని ఎస్ఎల్బీసీ టెన్నెల్లో ఫిబ్రవరి 22న జరిగిన 14 కిలోమీటర్ వద్ద చోటుచేసుకున్న ప్రమాద ఘటనలో ఎనిమిది మంది ఆచూకీ తెలియరాలేదు. ఈ క్రమంలో రెస్క్యూ ఆపరేషన్ చేయగా, ఈ నెల 9న టీబీఎం ఆపరేటర్ గురుప్రీత్‌సింగ్ మృతదేహం లభించింది. ఆ తర్వాత మిగిలిన ఏడు గురు ఆచూకీ కోసం సహాయక చర్యలు వేగవంతంగా చేపట్టారు. 32వ రోజు సహాయక చర్యలు కొనసాగుతున్న వేళ టన్నెల్ లో మరో మృతదేహం ఉన్నట్లు సిబ్బంది గుర్తించారు. కన్వేయర్ బెల్ట్ కి 50 మీటర్ల దూరంలో రెస్క్యూ సిబ్బంది మరో మృతదేహాన్ని గుర్తించారు. హిటాచీతో మట్టి, నీరు తవ్వుతుండగా డెడ్ బాడీ కనిపించింది. మృతదేహాన్ని వెలికితీసేందుకు రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు.

ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో రెస్క్యూ ఆపరేషన్

సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఐఏఎస్ అధికారి శివశంకర్ లోతేటిను ప్రత్యేకాధికారిగా సీఎస్ శాంతకుమారి నియమించారు. శివశంకర్ ఆధ్వర్యంలో 32 వ రోజు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ సహాయక చర్యల్లో దాదాపు 25 బృందాలుగా 700 మంది రెస్క్యూ సిబ్బంది పాల్గొన్నారు. టన్నెల్ లో ఇప్పటివరకు ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. మరో ఆరుగురి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

త్వరలో రెండు మృతదేహాలు గుర్తించే అవకాశం

టన్నెల్ లో నెల 9వ తేదీన గురుప్రీత్ సింగ్ మృతదేహం లభ్యం కావడం తో రిస్క్ బృందాలు పురోగతిని సాధించాయి. 32 రోజుల అనంతరం మరో మృతదేహం లభించింది. సహాయక చర్యలు కొనసాగిస్తున్న ప్రదేశం లోనే మరో రెండు మృతదేహాలు లభ్యమయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. మరో రెండు మూడు రోజుల్లో తవ్వకాలు చేపట్టి బయటకు తీసుకొచ్చే అవకాశం ఉంది.

కోనోకార్పస్ మొక్కలు వెంటనే తొలగించాలి - స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

హైదరాబాద్, మార్చి 25:హరితహారంలో భాగంగా పెట్టిన కోనోకార్పస్ చెట్లను వెంటనే తొలగించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సూచించారు. తెలంగాణలో అసెంబ్లీ సమావేశాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ సమావేశాల్లో భాగంగా మంత్రులు ఆయా శాఖల పద్దులను ప్రవేశపెట్టారు. వీటిపై శాసనసభలో చర్చ జరుగుతున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ హయాంలో 200 కోట్ల చెట్లను పెట్టామని, దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అటవీ ప్రాంతం ఏడు శాతం పెరిగిందని తెలిపారు.

దీనిపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పందిస్తూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో హరితహారంలో భాగంగా 200 కోట్ల మొక్కలు నాటామని చెబుతున్నారని, అందులో ఆక్సిజన్ పీల్చి కార్బన్ డై ఆక్సైడ్ వదిలే హానికరమైన కోనోకార్పస్ మొక్కలు కూడా ఉన్నాయని తెలిపారు. వాటి మీద కనీసం పిచ్చుకలు కూడా వాలడానికి ఇష్టపడవని చెప్పారు. దీనికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే.. అవి కొన్ని మొక్కలు మాత్రమే కలిశాయని, పెరిగిన 7 శాతంలో అవి తక్కువేనని చెప్పారు. దీనిపై స్పీకర్ స్పందిస్తూ.. కొన్ని కాదు.. పెద్ద మొత్తంలో అవే ఉన్నాయని, హైవే రోడ్ల వెంట, డివైడర్లపై కూడా అవే ఉన్నాయని చెప్పారు. అలాగే ప్రభుత్వం వాటిని వెంటనే తొలగించే ఏర్పాట్లు చేయాలని సభాపతి సూచించారు.

వచ్చే నెల మూడో తేదిన మంత్రి వర్గ విస్తరణ..

హైదరాబాద్, మార్చి 25:తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో కొత్తగా . నలుగురు కొత్త మంత్రులకు రేవంత్ రెడ్డి తన మంత్రి వర్గంలో అవకాశం కల్పించనున్నారు.. ఇక ఈ కొత్త మంత్రులు ఏప్రిల్ 3న ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు సమాచారం .. ఇది ఇలా ఉంటే ఇక నలుగురు మంత్రుల్లో ఇద్దరు బీసీలు, రెడ్డి, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వారికి మంత్రివర్గంలో చోటు దక్కవచ్చని అంటున్నారు..

రెడ్డి సామాజిక వర్గంలో రాజగోపాల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డిలో ఒకరికి మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశం ఉంది. ఎస్సీలో చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి? బీసీ సామాజిక వర్గంలో ఆది శ్రీనివాస్, శ్రీహరి ముదిరాజ్‌లకు చోటు దక్కే అవకాశం ఉందని సమాచారం. ఒక వేళ మరో స్థానం భర్తీ చేయాలనుకుంటే మైనారిటీ వర్గానికి చెందిన ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్‌కు చోటు దక్కే అవకాశం ఉంది.. అప్పుడు ఆది శ్రీనివాస్, వాకిటి శ్రీహరిలో ఒకరికే అవకాశం దక్కవచ్చు.. భవిష్యత్ లో మరో ఇద్దరితో మంత్రి వర్గాన్ని విస్తరించనున్నారు.

వర్షాకాలం సమస్యలపై హైడ్రా - జీహెచ్ ఎంసీ దృష్టి..అధికారులతో కమిషనర్ల సమీక్ష

-సమన్వయంతో సమస్యలకు పరిష్కారం
-హైడ్రా జీహెచ్ ఎంసీ కమిషనర్ల సమావేశం
-కమిటీలు వేసి ఇబ్బందులను అధిగమించేందుకు చర్యలు
-అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై ఇరు విభాగాలు సమీక్ష.

హైదరాబాద్, మార్చి 25: వరద ముప్పుతో పాటు.. అగ్ని ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై హైడ్రా ? జీహెచ్ ఎంసీ కమిషనర్లు ఏవీ రంగనాథ్ , కె. ఇలంబర్తి మంగళవారం జీహెచ్ ఎంసీ కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ డిపార్టుమెంట్‌తో పాటు.. హైడ్రా, జీహెచ్ ఎంసీ విభాగాలతో కలసి ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ఇరువురు కమిషనర్లు నిర్ణయించారు. అలాగే వర్షాకాలంలో వరద ముప్పు నివారణతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడడానికి ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్ ఎంసీ అధికారులతో కమిటీలు ప్రాంతాలవారీ వేయాలన్నారు.

ఈ రెండు కమిటీలు ఎప్పటికప్పుడు సమావేశమై.. సమన్వయంతో సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని సూచించారు. అగ్ని ప్రమాదాలు ఏ ప్రాంతంలో ఎక్కువ జరుగుతున్నాయి, ఎందుకు జరుగుతున్నాయనే విషయాన్ని మనం తెలుసుకోవడమే కాకుండా.. ఆయా ప్రాంతాల్లో కూడా అవగాహన కల్పించాల్సినవసరం ఉందని భావించారు. ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న ప్రాంతం నుంచే తనిఖీలు ప్రారంభించి.. వారిని అప్రమత్తం చేయాలని నిర్ణయించారు. నిబంధనలు ఏం చెబుతున్నాయి.. వాటిని నివాసితులు, వాణిజ్య సముదాయాల యజమానులు పాటిస్తున్నారా.. అనేది తరచూ తనిఖీలు చేయాల్సినవసరాన్ని గుర్తుచేశారు.

నగరంలో వరద ముప్పు ఉన్న 141 ప్రాంతాలను ఇప్పటికే గుర్తించిన అధికారులు.. అక్కడ పరిస్థితి ఎలా ఉంది.. వరద నివారణకు తీసుకున్న చర్యలపై ఇరువురు కమిషనర్లు సమీక్షించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని నాలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడం.. కల్వర్టులు, నాలాలు, చర్యలపై చర్చించారు. క్యాచ్‌మెంట్ ప్రాంతాల్లో వరద నీరు సాఫీగా సాగేందుకు తీసుకోవాల్సిన ప్రాంతాలను గుర్తించి.. వరద నీరు నిలవకుండా చేపట్టాల్సిన చర్యలపై ఇరువురు కమిషనర్లు సూచించారు. జోనల్ స్థాయి కమిటీలు అక్కడి సమస్యకు సమాధానం చెప్పేలా ఉండాలని భావించారు. సమస్యపై పూర్తి అవగాహన ఉంటే.. పరిష్కారానికి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఎక్కడికక్కడ జవాబుదారి వ్యవస్థను రూపొందించినప్పుడే వరద ముప్పుతో పాటు.. అగ్ని ప్రమాదాలను నివారించగలమన్నారు.

క్యాన్సర్ బాధితుడికి మంత్రి శ్రీధర్ బాబు అండ

హైదరాబాద్, మార్చి 25:మంత్రి సార్ నాకు క్రికెట్ అంటే చాలా ఇష్టం? పెద్ద క్రికెటర్ కావాలని కలగన్నా? నాకో క్రికెట్ కిట్ ఇప్పించండి సార్" క్యాన్సర్ తో పోరాడుతున్న ఓ యువకుడి మాటలివి. వింటే మనసున్న ప్రతి మనిషికీ గుండె చెమర్చక మానదు. ఈ మాటలకు మంత్రి శ్రీధర్ బాబు ఏకంగా కన్నీటు పెట్టుకున్నారు. మంథని నియోజకవర్గం పలిమెల మండలం సర్వాయ్ పేట గ్రామానికి చెందిన భౌత్ నితిన్ కాన్సర్ తో బాధపడుతూ ఖాజగూడలోని స్పర్శ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.

ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు స్వయంగా ఆసుపత్రికెళ్లి పరామర్శించారు. నేనున్నానని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా నితిన్ మాటలకు కన్నీళ్లు పెట్టుకున్న శ్రీధర్ బాబు అప్పటికప్పుడు క్రికెట్ కిట్ తెప్పించి అతని కోరికను నెరవేర్చారు. సొంతన్నగా వెంట నిలుస్తానని, ఏ అవసరమున్నా నేరుగా నన్ను సంప్రదించండి అంటూ నితిన్ తల్లిదండ్రులకు మంత్రి ధైర్యం చెప్పారు.

ప్రధానిపై వ్యతిరేకత.. బంగ్లాదేశ్‌లో మరోసారి అల్లర్లు

ఢాకా మార్చి 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: గత ఏడాది బంగ్లాదేశ్‌లో పెద్ద ఎత్తున అల్లర్లు చెలరేగిన విషయం తెలసిందే. అయితే తాజాగా బంగ్లాదేశ్‌లో మరోసారి అల్లర్లు చెలరేగే అవకాశం ఉంది. మాజీ ప్రధాని షేక్ హసీనా రాజీనామా తర్వాత మహమద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు చేశారు. అయితే మహమద్‌కు వ్యతిరేకంగా బంగ్లాదేశ్‌లో అల్లర్లు చెలరేగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో అక్కడి ఆర్మీ వర్గాలు అత్యవసర సమావేశం నిర్వహించినట్లు సమాచారం. ఆర్మీ చీఫ్ జనరల్ వకార్ ఉజ్ జమాన్ నేతృత్వంలో ఐదురురు లెఫ్టినెంట్ జనరల్స్, ఎనిమిది మంది మేజర్లు, ఇతర ముఖ్య అధికారులు ఈ సమావే:లో పాల్గొన్నారు. ప్రజల్లో అశాంతి, అపనమ్మకం పెరిగిందని రానున్న రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదురయ్యే అవకాశం ఉందని ఆర్మీ వర్గాలు తెలిపాయి.

ఎంఫార్మసీ కోర్సుల పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తులు

హైదరాబాద్ మార్చి 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఫార్మసీ కోర్సుల పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఫార్మసీ (పీసీఐ) మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్షల ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను సంబంధిత కళాశాలల నుంచి మూడు వారాల తర్వాత పొందవచ్చని చెప్పారు. ఈ రివాల్యుయేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి ఈ నెల 29వ తేదీలోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ. 200 అపరాధ రుసుముతో వచ్చే నెల 2వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. పరీక్ష జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈనెల 29వ తేదీ వరకు తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్లో చూసుకోవచ్చని సూచించారు.

జస్టిస్ వర్మ ఇంట్లో నగదు రికవరీ అంశంపై చర్చ

-అఖిలపక్ష సమావేశానికి రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ పిలుపు

న్యూ ఢిల్లీ మార్చి 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్); హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో భారీ స్థాయిలో నగదు బయటపడటం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. దీనిపై ప్రతిపక్ష నాయకులు తీవ్రంగా స్పందించారు. ఈ వ్యవహారంపై నిష్పాక్షికంగా దర్యాప్తు జరగాలని కొందరు డిమాండు చేయగా జస్టిస్ వర్మను అభిశంసించాలని మరికొందరు సూచించారు. ఇది చాలా పెద్ద విషయమని, న్యాయవ్యవస్థపై ప్రజల నమ్మకం దెబ్బతిన్నదని ఆప్ రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ సోమవారం అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో వర్మ ఇంట్లో నగదు రికవరీ అంశంపై చర్చించేందుకు రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు.ఈ వ్యవహారం తీవ్రమైనదిగా చైర్మన్ అభివర్ణించారు. ఈ అంశంపై సభలో అధికార, ప్రతిపక్ష నాయకులతో చర్చలు జరిపినట్లు చెప్పారు. వారి సూచనల మేరకు అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లతో సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. 'జస్టిస్ వర్మ విషయంపై చర్చించేందుకు ఈరోజు సాయంత్రం 4:30 గంటలకు అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశాను' అని మంగళవారం రాజ్యసభలో చైర్మన్ అన్నారు. ఈ సమస్య చాలా తీవ్రమైనదని, ఈ అంశంపై ఫ్లోర్ లీడర్లతో చర్చించాల్సిన అవసరం ఉందన్నారు.

ఒకే దేశం-ఒకే ఎన్నిక కమిటీ పదవీకాలం పొడిగింపు

న్యూ ఢిల్లీ మార్చి 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఒకే దేశం-ఒకే ఎన్నిక కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ కమిటీ పదవీకాలాన్ని పొడిగించేందుకు లోక్‌సభ మంగళవారం ఆమోదం తెలిపింది. కమిటీ పదవీకాలం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల చివరి వారం తొలి రోజు వరకు ఉండనున్నది. ఉమ్మడి పార్లమెంటరీ కమిటీ చైర్మన్ పీపీ చౌదరి లోక్‌సభలో కమిటీ పదవీకాలాన్ని పొడిగించే తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టగా.. వాయిస్ ఓటు ద్వారా ఆమోదించారు. రాజ్యసభ నుంచి కొత్త సభ్యుడికి కూడా పార్లమెంటరీ కమిటీలో స్థానం కల్పించినట్లు లోక్‌సభ సెక్రటరీ జనరల్ సభకు తెలిపారు. వైఎస్సార్‌సీపీకి చెందిన రాజ్యసభ సభ్యుడు విజయ సాయిరెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దాంతో 39 మంది సభ్యుల కమిటీలో ఓ పోస్టు ఖాళీ కావడంతో కొత్తగా సభ్యుడికి చోటు కల్పించారు. దేశవ్యాప్తంగా ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించేందుకు తీసుకువచ్చిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టిన విషయం విధితమే. ఈ బిల్లు భారత రాజ్యాంగ మూల స్వరూపానికి భంగం కలిగించేలా ఉందని.. జేపీసీకి బిల్లును పంపాల్సిందేనని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. దీంతో 39 మంది ఎంపీలతో జేపీసీ కమిటీ ఈ బిల్లును అధ్యయనం చేసేందుకు ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో లోక్‌సభ 27 మంది, రాజ్యసభ నుంచి 12 మంది ఎంపీలు సభ్యులుగా ఉన్నారు. కమిటీకి బీజేపీ ఎంపీ పీపీ చౌదరి నేతృత్వం వహిస్తున్నారు.మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్, పురుషోత్తం రూఎాలా, మనీశ్ తివారీ, ప్రియాంక గాంధీ, బన్సూరి స్వరాజ్, సంబిత్ పాత్రాతో పాటు పలువురు కమిటీలో సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ కాల పరిమితి ఏప్రిల్ 4తో ముగియనున్నది. బిల్లుపై ఇంకా చర్చించాల్సిన అవసరం ఉందని సంబంధిత అధికార వర్గాలు తెలిపాయి. ఈ విషయంలో ఇప్పటికే న్యాయ నిపుణులతో కమిటీ చర్చలు జరిపింది. సుప్రీంకోర్టు మాజీ సీజేఐలు జస్టిస్ యూయూ లలిత్, జస్టిస్ రంజన్ గొగోయ్, ప్రముఖ న్యాయవాది హరీశ్ సాల్వే, ఢిల్లీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఏపీ షా కమిటీ ఎదుట హాజరైన అభిప్రాయాలను తెలిపారు.



ఘట్‌కేసర్ ఫ్లైఓవర్ పనులు ప్రారంభించాలి -డిప్యూటీ సీఎం భట్టికి మల్లారెడ్డి వినతి

హైదరాబాద్, మార్చి 25:: హైదరాబాద్ నగర శివారులో ఉన్న ఘట్‌కేసర్ ఫ్లైఓవర్ వంతెన పనులు ప్రారంభించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కోరారు. మంగళవారం అసెంబ్లీ లాబీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి వినతి పత్రం ఇచ్చారు. సుమారు 14 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఘట్‌కేసర్ ఫ్లైఓవర్ పనులు పెండింగ్ లో ఉన్నాయని మల్లారెడ్డి చెప్పారు. వంతెన పనులు ప్రారంభించేందుకు రూ.50 లక్షల నిధులు మంజూరు చేసినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. పనులు వేగవంతమయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని చెప్పారు.

ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలు

- మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్ రావు సవాల్

హైదరాబాద్ మార్చి 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలకు అసెంబ్లీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. తాము ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని నిరూపించగలవా అని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్ రావు సవాల్ విసిరారు.బీఆర్ఎస్ హయాంలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ జరగలేదని మంత్రి శ్రీధర్ బాబు సత్యదూరం మాటలు మాట్లాడారు. నేను ఛాలెంజ్ వేస్తున్నా.. బీఆర్ఎస్ హయాంలో 26 వేల ఉపాధ్యాయ నియామకాలు జరిగాయి.. 8 వేల ఉద్యోగాలు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా, మరో 18 వేల ఉద్యోగాలు గురుకులాల్లో నియామకాలు చేసినం. 26 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తే ఒక్కటి కూడా భర్తీ చేయలేదని శ్రీధర్ బాబు మాట్లాడడం సరికాదు. ఇక రెండో విషయానికి వస్తే.. ఎన్ని స్కూళ్లు మూతపడ్డాయని మా సబితక్క అడిగితే.. 79 స్కూల్స్ తెరిపించామని బాగానే చెప్పారు. కానీ కాంగ్రెస్ పాలనలో మూతబడ్డ 1913 స్కూళ్ల సంగతి ఎందుకు మాట్లాడరని అడుగుతున్నానని మంత్రి శ్రీధర్‌బాబును హరీశ్‌రావు ప్రశ్నించారు.

కేంద్ర నాడీమండల మెదడు సంబంధ రుగ్మత - ఎపిలెప్సీ !

(26 మార్చి "అంతర్జాతీయ మూర్ఛరోగ అవగాహన లేదా పర్పుల్ దినం" సందర్భంగా)

ప్రపంచవ్యాప్తంగా 26 మార్చి రోజున "ప్రపంచ మూర్ఛరోగ అవగాహన (లేదా ప్రపంచ పర్పుల్ డే) దినం" నిర్వహించడం జరుగుతోంది. ఎపిలెప్సీ లేదా మూర్ఛరోగ లేదా కాకిసోమాల వ్యాధి పట్ల సామాన్యులకు అవగాహన కల్పించే వేదికగా 26 మార్చి 'వరల్డ్ పర్పుల్ డే' నిర్వహించడం జరుగుతోంది. ఈ వేదికగా పౌర, ప్రభుత్వ సంఘాలు/సంస్థలు ఊదా రంగు వస్త్రాలు లేదా బాడ్జీలను ధరించి తమ సంఘీభావాన్ని మూర్ఛ రోగ బాధితులకు తెలియజేస్తారు. విశ్వవ్యాప్తంగా 65 మిలియన్ల ఎపిలెప్సీ రోగులు ఉన్నారని, వీరిలో 80 శాతం అభివృద్ధి చెందుతున్న అల్పాదాయ, మధ్యాదాయ దేశాల్లోనే ఉన్నారని తేలింది. ప్రతి 26 అమెరికన్లలో ఒకరికి తన జీవితకాలం ఎపిలెన్స్ వచ్చే అవకాశం ఉందని ఉందని తేలింది

. ఎపిలెప్సీ రుగ్మత కలిగిన స్త్రీ పురుషులు పూర్తి జీవితాన్ని అనుభవించే అవకాశాలే ఎక్కువ. కొన్ని కేసుల్లో అకాల మరణాలు కూడా చోటు చేసుకోవచ్చు. ఎపిలెప్సీ వ్యాధి నయం కావడానికి చికిత్స, మరిజ్వానా లేదా కన్నాబిస్ ఆధారిత మందులను వినియోగిస్తారు. కొన్ని సందర్భాల్లో ఎలాంటి చికిత్సలు కూడా పని చేయవని తెలుసుకోవాలి.

మూర్ఛరోగ లక్షణాలు, కారణాలు:

మూర్ఛరోగ లక్షణాలుగా అసాధారణ ప్రవర్తన, స్పృహ కోల్పోవడం, తాత్కాలిక గందరగోళం, నిశ్చేష్టులు ఉండడం, కాళ్లు చేతుల కదలికల నియంత్రణ లేకపోవడం, భయపడడం, ఉద్రేక పడడం, అధిక జ్వరం, తలకు గాయాలు, రక్తంలో షుగర్ లెవల్స్ పడిపోవడం, ఆల్కహాల్ అలవాటు ఒకేసారి మానేయడం లాంటి లక్షణాలు బయట పడతాయి. సరైన చికిత్స అందుబాటులో లేని ఎపిలెప్సీ రుగ్మత అన్ని వయస్సుల వారిలో కనిపిస్తుంది. మహిళల కంటే పురుషులలో ఈ రోగం అధికంగా నమోదు అవుతున్నది. కేంద్ర నాడీమండల మెదడు సంబంధిత రుగ్మతల్లో మూర్ఛ రోగం 4వ అతి ముఖ్యమైనదిగా గుర్తించబడింది. భారత్‌లో 10 మిలియన్లకు పైగా మూర్ఛ రోగులు ఉన్నట్లు అంచనా. పేదరికం, సాంప్రదాయ నమ్మకాలు, అపోహలు, ఆరోగ్య కేంద్రాల కొరత, సుశిక్షితులైన సిబ్బంది లేకపోవడం, ఆంటీ-ఎపిలెప్సీ ఔషధాల పట్ల అవగాహన లేకపోవడం లాంటి కారణాలతో మూర్ఛ వ్యాధిగ్రస్తుల సంఖ్య దినదినం పెరుగుతోంది. మెదడుకు గాయాలు, బ్రెయిన్ ట్యూమర్లు, సూక్ష్మజీవులు సోకడం లాంటి లక్షణాలతో ఎపిలెప్సీ మెదడుకు సంబంధించిన వ్యాధిగా గుర్తించారు.

ఎపిలెప్సీ నివారణ లేదా చికిత్స మార్గాలు:

ఎపిలెప్సీల్లో 25 శాతం నివారించదగినవిగానే గుర్తించబడ్డాయి. తలకు గాయాలు కాకుండా చూసుకోవడం, గర్భిమలోనే రోగాన్ని గుర్తించడం లేదా గర్భిణీలు తగు వైద్య చికిత్సలు తీసుకోవడం, జ్వరంలో ఉష్ణోగ్రత పెరగకుండా చూసుకోవడం, బిపీ/షుగర్/స్థూలకాయ సమస్యలు లేకుండా చూసుకోవడం, పొగాకు/ఆల్కహాల్ దురలవాట్లకు దూరం జరగడం, మెదడుకు సూక్ష్మ జీవులు సోకకుండా చూసుకోవడం లాంటి చర్యలతో మూర్ఛరోగం కొంత వరకు అదుపు చేయవచ్చు.

మూర్ఛ వ్యాధి పట్ల కుటుంబ సభ్యులు, యువత, సామాన్య ప్రజల తగు అవగాహనను పొంది, రోగులకు ధైర్యాన్ని నూరి పోయడం, అపోహలను తుడిచేయడం లాంటివి చేయవచ్చు. అధిక జనాభా, పేదరికం, నిరక్షరాస్యత అధికంగా ఉన్న భారత్ లాంటి దేశాల్లో ఎపిలెప్సీ కేసులు అధికంగా నమోదు అవుతున్నాయి. ఇలాంటి ప్రమాదకర మూర్ఛ రోగాన్ని ముప్పేట దాడి చేసి పొలిమేరలు దాటే వరకు తరిమేద్దాం, ఎపిలెప్సీ కానరాని ప్రపంచాన్ని నిర్మించుకుందాం.

-డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

కీలక ఖనిజాల కోసం వ్యూహాత్మక సరఫరా నిర్వహణ వ్యవస్థ

న్యూఢిల్లీ, మార్చి 25:జాతీయ కీలక ఖనిజాల మిషన్ (ఎన్‌సీఎంఎం)కు కేంద్ర మంత్రిమండలి గత జనవరి 29న ఆమోదం తెలిపింది. ఖనిజాల అన్వేషణ, తవ్వకం కార్యకలాపాలు మొదలు ఖనిజాలకు అదనపు విలువను జోడించడం, శుద్ధి చేయడం, అంతిమ ఉత్పాదనల పున:ప్రాప్తి వరకు అన్ని దశలను కలుపుకొని ముందుకు సాగుతూ కీలక ఖనిజాల దీర్ఘకాలిక సరఫరాకు పూచీపడడంతోపాటు భారత కీలక ఖనిజాల వేల్యూ చైన్లను బలోపేతం చేయడం ఎన్‌సీఎంఎం ఉద్దేశం. ఎన్‌సీఎంఎం కంపోనంట్లలో 'దేశీయ కీలక ఖనిజాల ఉత్పాదనలో వృద్ధి', 'విదేశాల్లో కీలక ఖనిజాల ఆస్తుల కొనుగోలు' కూడా భాగంగా ఉన్నాయి.

విదేశాల్లో ఖనిజ రూప ఆస్తులను కొనుగోలు చేయడానికి ఒక సంయుక్త సంస్థను (జేవీ) గనుల మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది. ఈ జేవీ పేరు ఖనిజ్ బిదేశ్ ఇండియా (కేఏబీఐఎల్.. 'కాబిల్'). అర్జెంటీనాలో 15703 హెక్టార్ల విస్తీర్ణంలో లిథియం బ్రైన్ బ్లాకులో అన్వేషణ, గనుల తవ్వకం కార్యకలాపాలను చేపట్టడానికి అర్జెంటీనాలోని కాటమర్క ప్రావిన్సులో ప్రభుత్వ యాజమాన్యంలోని వాణిజ్య సంస్థ సీఏఎంవైఈఎన్ ('కామ్యెన్')తో కాబిల్ ఒక అన్వేషణ, అభివృద్ధి ప్రధాన ఒప్పందంపై సంతకాలు చేసింది.

ఇదే కాక, డ్యూ డిలిజెన్సును చేపట్టడానికి, ఆస్ట్రేలియాకు చెందిన లీ అండ్ కో ఖనిజ సంబంధ ఆస్తులలో సంయుక్తంగా పెట్టుబడిని పెట్టడానికి కాబిల్, ఆస్ట్రేలియా ప్రభుత్వ క్రిటికల్ మినరల్ ఫెసిలిటేషన్ ఆఫీస్, పరిశ్రమ, సైన్సు, రిసోర్సెస్ విభాగం ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి.

కీలక ఖనిజాల ప్రాసెసింగ్ పార్కులకు కూడా ఎన్‌సీఎంఎంలో ఏర్పాటుంది. దీనికోసం రూ.500 కోట్లను బడ్జెటులో కేటాయించారు. అంతేకాకుండా, రీసైక్లింగుకూ రూ.1500 కోట్ల బడ్జెటును ప్రత్యేకించారు. దీనికి అదనంగా, నైపుణ్యాల అభివృద్ధికి, పరిశోధన.. అభివృద్ధి కార్యక్రమాలకు కూడా సాయం అందించే అవకాశాన్ని కల్పించారు.

ఎన్‌సీఎంఎం పాలన సంబంధిత ఫ్రేంవర్క్‌లో కేబినెట్ సెక్రటరీ అధ్యక్షతన ఒక సాధికార సంఘం భాగంగా ఉంటుంది. నీతి ఆయోగ్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, ఆసక్తి కలిగిన ఇతర మంత్రిత్వ శాఖల కార్యదర్శులు ఈ సంఘంలో సభ్యులుగా ఉంటారు.

ఈ సమాచారాన్ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఈ రోజు రాజ్య సభలో లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో తెలిపారు.

న్యూఢిల్లీలో ఏర్పాటు కానున్న యుగే యుగీన్ భారత్ జాతీయ వస్తు ప్రదర్శనశాల

న్యూఢిల్లీ, మార్చి 25:న్యూఢిల్లీలోని నార్త్ బ్లాకు, సౌత్ బ్లాకు ఒక కొత్త జాతీయ వస్తు ప్రదర్శనశాలకు నిలయంగా మారిపోనున్నాయి. ఈ మ్యూజియానికి యుగే యుగీన్ భారత్ నేషనల్ మ్యూజియం అని పేరు పెట్టారు.

ఈ కార్యక్రమం సెంట్రల్ విస్టా పునరాభివృద్ధి పథకంలో ఓ భాగం. దీనిలో వేల సంవత్సరాల కిందటి నాగరికత, సాంస్కృతిక వారసత్వాలను కళ్లకు కట్టే సరికొత్త జాతీయ వస్తు ప్రదర్శనశాలను కొలువుదీర్చడానికి సమ రూపాన్ని కలిగి ఉండే భవనాలతో రెండు బ్లాకులను వస్తు ప్రదర్శనశాలగా మారుస్తారు. త్వరలో రూపుదాల్చే ఈ మ్యూజియాన్ని తీర్చిదిద్దడానికి అవసరమైన సాంకేతిక సహకారాన్ని దృష్టిలో పెట్టుకొని జాతీయ వస్తుప్రదర్శనశాల, ఫ్రాన్స్ మ్యూజియమ్స్ డెవలప్‌మెంట్.. ఈ రెండూ గతేడాది డిసెంబరు 19న ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి.

ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఏయే నిర్దిష్ట కాలాలకు ఏయే పనులను పూర్తి చేయాలో, బడ్జెటును ఏ క్రమంలో కేటాయించాలో అనే విషయాలు సాధ్యతకు సంబంధిత అధ్యయనాలలో తేలే అంశాలతో పాటు ఆ తరువాత పూర్తి చేయాల్సిన లాంఛనాలపైన కూడా ఆధారపడి ఉంటాయి.

ఈ ప్రాజెక్టు భారత సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెప్పడానికి ఉద్దేశించింది. ఇది కలకాలం నిలిచి ఉండే భారతదేశ ఘనతను పండుగ చేసుకొనే సందర్భం.

దీనివల్ల మన ఘనమైన గత వైభవాన్ని అన్వేషించడం, వర్తమానాన్ని ప్రకాశవంతం చేసుకోవడంతోపాటు ఉజ్వల భవిష్యత్తును ఊహించుకోవడం కూడా సాధ్యపడుతుంది.

ఈ సమాచారాన్ని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి శ్రీ గజేంద్ర షెఖావత్ ఈ రోజు లోక్ సభలో ఒక లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు.

నగదు రహిత భారత్ దిశగా ప్రయాణం

న్యూఢిల్లీ, మార్చి 25:ఎ తక్కువ విలువ ఉన్న భీమ్ - యూపీఐ (పీ2ఎం) లావాదేవీలను, చిన్న వ్యాపారుల్లో డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించేందుకు గాను 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ. 1,500 కోట్ల ప్రోత్సాహక పథకాన్ని కేంద్ర కేబినెట్ ఆమోదించింది.

రూ. 2,000 లోపు చేసే యూపీఐ లావాదేవీలపై చిన్న వ్యాపారులకు సున్నా ఎండీఆర్‌తో పాటు 0.15 శాతం ప్రోత్సాహకాన్ని ఈ పథకం అందిస్తుంది.

గ్రామీణ, సెమీ- అర్బన్ ప్రాంతాల్లో యూపీఐ 123 పే, లైట్, లైట్ఎక్స్ తదితర సేవల ద్వారా యూపీఐ మౌలిక సదుపాయాలను విస్తరించడమే ఈ పథకం లక్ష్యం.

ఏసీఐ ప్రపంచవ్యాప్త నివేదిక 2024 ప్రకారం, 2023లో ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ఆన్లైన్ లావాదేవీల్లో 49 శాతం భారత్‌లోనే జరిగాయి. ఇది డిజిటల్ చెల్లింపుల్లో అంతర్జాతీయ స్థాయిలో భారత్ నాయకత్వాన్ని తెలియజేస్తుంది.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో తక్కువ విలువ ఉన్న భీమ్ - యూపీఐ చెల్లింపుల ప్రోత్సాహక పథకం (వ్యక్తి నుంచి వ్యాపారికి - పీ2ఎం)ను ఆమోదించారు. ఇది డిజిటల్ చెల్లింపులను పెంపొందించడం, యూపీఐని స్వీకరించేలా చిన్నవర్తకులను ప్రోత్సహించడం, ఆర్థిక సమ్మిళితత్వాన్ని సాధించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి మద్దతు ఇస్తుంది.

భారత్‌లో డిజిటల్ చెల్లింపు వ్యవస్థను బలోపేతం చేయడం ఆర్థిక సమ్మిళితత్వాన్ని సాధించడం, చెల్లింపుల్లో సామాన్యుడికి విస్తృతమైన అవకాశాలను కల్పించాలన్న వ్యూహంలో భాగంగా డిజిటల్ చెల్లింపులను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది.

వినియోగదారులు/వ్యాపారులకు సేవలు అందించడానికి అయ్యే ఖర్చును మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) ద్వారా డిజిటల్ పేమెంట్ సంస్థలు తిరిగి పొందుతాయి. డెబిట్, క్రెడిట్ కార్డు లావాదేవీలపై వ్యాపారులు పేమెంట్ ప్రాసెసింగ్ సంస్థలకు చెల్లించాల్సిన రుసుమే మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్). సాధారణంగా లావాదేవీ మొత్తంపై ఒక శాతం రుసుమును ఎండీఆర్‌గా చెల్లించాల్సి ఉంటుంది.

ఆర్‌బీఐ ప్రకారం, కార్డులకు సంబంధించిన అన్ని సంస్థల్లో డెబిట్ కార్డు లావాదేవీలపై 0.90 శాతం వరకు ఎండీఆర్ వర్తిస్తుంది. ఎన్‌పీసీఐ ప్రకారం యూపీఐ పీ2ఎం (వ్యక్తి నుంచి వ్యాపారికి) లావాదేవీలపై 0.30 శాతం వరకు ఎండీఆర్ వర్తిస్తుంది. డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడానికి చెల్లింపులు, పరిష్కార వ్యవస్థల చట్టం, 2007లోని సెక్షన్ 10 ఏ, ఆదాయపన్ను చట్టం 1961లోని సెక్షన్ 269 ఎస్‌యూలకు చేసిన సవరణల ద్వారా జనవరి 2020 నుంచి రూపే డెబిట్ కార్డు, భీమ్ - యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్‌ను సున్నా చేశారు.కేబినెట్ ఆమోదం అనంతరం రూపే డెబిట్ కార్డులు, తక్కువ విలువ ఉన్న భీమ్-యూపీఐ (పీ2ఎం) లావాదేవీల ప్రోత్సాహక పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. ఇది చెల్లింపు వ్యవస్థల్లో పాల్గొనే వారికి సమర్థవంతమైన సేవలను అందించడంలో మద్దతు అందిస్తుంది. ఈ ప్రోత్సాహకాన్ని అక్వైరింగ్ బ్యాంకు (వ్యాపారి ఖాతా ఉన్న బ్యాంకు)కి చెల్లిస్తుంది. అనంతరం ఈ బ్యాంకు లావాదేవీలో భాగస్వామ్యం ఉన్న ఇతరులకు అంటే ఇష్యూయర్ బ్యాంకు (వినియోగదారుని ఖాతా ఉన్న బ్యాంకు), లావాదేవీ సేవలను అందించిన బ్యాంకు (యూపీఐ సేవలు/ఏపీఐ ఏకీకృత ప్రక్రియను సులభతరం చేయడం), యాప్ ప్రొవైడర్లు (టీపీఏపీలు)తో ప్రోత్సాహకాన్ని పంచుకుంటుంది. గడచిన మూడు ఆర్థిక సంవత్సరాలుగా ప్రభుత్వం ప్రతి ఏటా చెల్లించిన ప్రోత్సాహక మొత్తం (రూ. కోట్లలో):

తక్కువ విలువ ఉన్న భీమ్ - యూపీఐ లావాదేవీల (పీ2ఎం) ప్రోత్సాహక పథకం రూ. 1,500 కోట్ల అంచనా వ్యయంతో 2024, ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు అమలవుతుంది. ఇది ముఖ్యంగా రూ. 2,000 వరకు యూపీఐ (వ్యక్తి నుంచి వ్యాపారికి -పీ2ఎం) లావాదేవీలను కవర్ చేస్తుంది. ప్రత్యేకంగా క్షేత్రస్థాయిలో డిజిటల్ చెల్లింపుల విధానాన్ని స్వీకరించేలా చిన్న వ్యాపారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా నిర్దేశించు కుంది.ఇటీవలి కాలంలో యూపీఐ లావాదేవీల్లో గణనీయమైన పెరుగుదల కనిపించింది. ఈ లావాదేవీల మొత్తం విలువ 2019-20 ఆర్థిక సంవత్సరంలో రూ. 21.3 లక్షల కోట్ల నుంచి ఈ ఏడాది జనవరి నాటికి రూ.213.8 లక్షల కోట్లకు చేరుకుంది. అందులోనూ వ్యక్తి నుంచి వ్యాపారికి (పీ2ఎం) జరుగుతున్న చెల్లింపులు క్రమంగా పెరిగి రూ.59.3 కోట్లకు చేరుకున్నాయి. ఇది వ్యాపారులు డిజిటల్ చెల్లింపుల ప్రక్రియను స్వీకరిస్తున్నారని సూచిస్తోంది.

కేంద్రం ఆమోదించిన పథకం ప్రకారం, వ్యాపార వర్గం, లావాదేవీ విలువ ఆధారంగా ప్రోత్సాహకాలను రూపొందించారు. చిన్నవ్యాపారుల విషయంలో.. రూ. 2,000 వరకు చేసే లావాదేవీలకు సున్నా మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) వర్తిస్తుంది. దీనితో పాటు 0.15 శాతం ప్రోత్సాహకం లభిస్తుంది. లావాదేవీలు రూ.2,000 దాటితే సున్నా ఎండీఆర్ వర్తిస్తుంది. కానీ ప్రోత్సాహకం లభించదు. అదే పెద్ద వ్యాపారులకైతే, విలువతో సంబంధం లేకుండా అన్ని లావాదేవీలకు సున్నా ఎండీఆర్ ఉంటుంది. ఎలాంటి ప్రోత్సాహకం లభించదు.భారత్ డిజిటల్ ప్రయాణంలో వేసిన ముఖ్యమైన ముందడుగే 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఆమోదించిన ప్రోత్సాహక పథకం. ఇది చిన్నవ్యాపారుల్లో భీమ్-యూపీఐ వినియోగాన్ని పెంచడమే కాకుండా దేశ ఆర్థిక మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తుంది. అంతర్జాతీయంగా రాణిస్తున్న యూపీఐతో ఆవిష్కరణ, సమ్మిళితత్వం, సురక్షితమైన డిజిటల్ చెల్లింపుల్లో ప్రమాణాలను భారత్ నిర్దేశిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం చిన్న నుంచి పెద్ద స్థాయి వరకు అన్ని రకాల వ్యాపారాలను ముఖ్యంగా అట్టడుగు స్థాయిలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవని, సురక్షితమైన, చౌకగా లభించే నగదు రహిత లావాదేవీల ద్వారా ప్రయోజనాలను అందించడమే లక్ష్యంగా నిర్దేశించుకుంది.

మల్లన్న సన్నిధిలో కర్ణాటక రాష్ట్ర గవర్నర్

అమరావతి, మార్చి 25: నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీశైల భ్రమరాంబికా మల్లికార్జున స్వామి అమ్మవార్ల ను కర్ణాటక రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గెహ్లోట్ మంగళవారం సాయంత్రం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హైదరాబాద్ నుండి ప్రత్యేక కాన్వాయ్ ద్వారా శ్రీశైలంకు చేరుకున్న గవర్నర్ కు శంకర అతిథి గృహం వద్ద కార్యనిర్వాహణాధికారి యం.శ్రీనివాసరావు స్వాగతం పలికారు.

ఉగాది పండుగ మహోత్సవాల సందర్భంగా స్వామివార్ల దర్శనార్థమై ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న గవర్నర్ కు ఆలయ సాంప్రదాయ పద్ధతిలో భాగంగా కార్యనిర్వాహణాధికారి అధికారులు, అర్చక వేదపండితులు స్వాగతం పలికారు.

గవర్నర్ థావర్ చంద్ గెహ్లోట్ స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి అమ్మవారి ఆలయంలోని ఆశీర్వచన మండపంలో గవర్నర్ కు అర్చక వేదపండితులు వేదాశీర్వచనాలు వల్లించారు. కార్యనిర్వాహణాధికారి స్వామివార్ల శేషవస్త్రాలను, జ్ఞాపికను, తీర్థం మహాప్రసాదాలు పలికారు.

డిజిటల్ అరెస్టు సంఘటనలు

న్యూఢిల్లీ, మార్చి 25:భారత రాజ్యాంగ ఏడో షెడ్యూలు ప్రకారం పోలీసు, ప్రజారక్షణ రాష్ట్ర అంశం. సైబర్ నేరంతోపాటు డిజిటల్ అరెస్టు కుంభకోణాలు సహా నేరాల నివారణ, పరిశోధన, దర్యాప్తు, విచారణ.. వీటికి పోలీసుల వ్యవస్థల ద్వారా బాధ్యత తీసుకోవాల్సింది ప్రధానంగా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలే. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల కార్యక్రమాలకు సలహాలందించడం ద్వారా, రక్షణ వ్యవస్థల సామర్థ్యాన్ని పెంపొందించడానికి అమలుచేసే వేర్వేరు పథకాలకు ఆర్థిక సహాయాన్ని వ్వడం ద్వారా కేంద్ర ప్రభుత్వం అదనపు ఊతాన్నిస్తుంది.

నేరాలకు సంబంధించిన గణాంక సమాచారాన్ని జాతీయ నేర రికార్డుల బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) సేకరించి "క్రైం ఇన్ ఇండియా"లో తెలియజేస్తోంది. ఎన్‌సీఆర్‌బీ 2022లో ప్రచురించిన నివేదికే తాజా నివేదిక. అయితే ఎన్‌సీఆర్‌బీ డిజిటల్ అరెస్టులకు సంబంధించి నిర్దిష్ట సమాచారాన్ని విడిగా ఏమీ నిర్వహించడంలేదు.

డిజిటల్ అరెస్టు నేరాలు సహా సైబర్ నేరాలను ఎదుర్కొని పరిష్కరించే యంత్రాంగాన్ని సమగ్రంగా, సమన్వయభరితంగా పటిష్టపరచడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలలో ఇతరత్రా అంశాలతోపాటు ఈకింది చర్యలు కలిసి ఉన్నాయి:

దేశంలో అన్ని రకాల సైబర్ నేరాలను సమన్వయపూర్వక, సమగ్ర పద్ధతిలో ఎదుర్కొని పరిష్కరించడానికి హోం మంత్రిత్వ శాఖ 'భారతీయ సైబర్ నేర సమన్వయ కేంద్రం' ('ఇండియన్ సైబర్ క్రైం కోఆర్డినేషన్ సెంటర్'..ఎ4అ)ని ఒక అనుబంధ కార్యాలయంగా ఏర్పాటు చేసింది.

డిజిటల్ అరెస్టు నేరాలపై కేంద్ర ప్రభుత్వం ఒక సమగ్ర చైతన్య కార్యక్రమాన్ని ప్రారంభించింది. దీనిలో ఇతర అంశాలతో పాటు వార్తాపత్రికల్లో ప్రకటనలు ఇవ్వడం, ఢిల్లీ మెట్రో స్టేషన్లలో ప్రకటనలు చేయడం, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రముఖులచేత సందేశాలను అందించడం, ప్రసార భారతి ద్వారానూ, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారానూ ప్రచార ఉద్యమాన్ని నిర్వహించడం, ఆకాశవాణిలో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రసారం చేయడం, గతేడాది నవంబరు 27న న్యూఢిల్లీలోని కనాట్ ప్లేస్‌లో రాహ్‌గిరి కార్యక్రమంలో పాలుపంచుకోవడం వంటి చర్యలను చేపట్టింది.

గౌరవనీయ ప్రధానమంత్రి "మన్ కీ బాత్" కార్యక్రమంలో భాగంగా కిందటి ఏడాది అక్టోబరు 27నాటి ఎపిసోడ్‌లో డిజిటల్ అరెస్టులపై మాట్లాడారు. అలాంటి సందర్భాల్లో ఎలా నడుచుకోవాలో కొన్ని జాగ్రత్తలను దేశ పౌరుల దృష్టికి ఆయన తీసుకువచ్చారు.

టెలికమ్యూనికేషన్ల విభాగం (డీఓటీ) ఎ4అ సహకారంతో ఒక కాలర్ ట్యూన్ ప్రచార ఉద్యమాన్ని మొదలుపెట్టింది. సైబర్ నేరాల విషయంలో చైతన్యాన్ని పెంపొందించడంతోపాటు సైబర్ క్రైం హెల్ప్‌లైన్ నంబరు 1930, 'నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్' (ఎన్‌సీఆర్‌పీ).. వీటిపై బహుముఖ ప్రచారం నిర్వహించడం ఈ ప్రచార ఉద్యమ ఉద్దేశాలు. ప్రాంతీయ భాషల్లో కూడా ఈ కాలర్ ట్యూనును ప్రసారం చేస్తున్నారు. టెలికాం సేవలను అందిస్తున్న సంస్థలు (టెలికాం సర్వీస్ ప్రొవైడర్స్.. 'టీఎస్‌పీస్') ఒక రోజులో ఏడెనిమిది సార్లు ఈ తరహా కాలర్ ట్యూనును వినిపిస్తున్నాయి.

డిజిటల్ అరెస్టు కోసం ఉపయోగించిన 3,962 కన్నా ఎక్కువ స్కైప్ ఐడీలతోపాటు 83,668 వాట్సాప్ ఖాతాలను ఎ4అ గుర్తించి వాటిని రద్దు చేసింది.

రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, ఎన్‌సీబీ, సీబీఐ, ఆర్‌బీఐ, ఇతర చట్ట అమలు ఏజెన్సీలకు చెందిన వారిమని చెప్పుకొంటూ సైబర్ నేరగాళ్లు 'బెదిరించి సంపాదించడం', 'డిజిటల్ అరెస్టు చేయడం' వంటి ఘటనల విషయాల్లో అప్రమత్తంగా ఉండండి అని సూచిస్తూ కేంద్ర ప్రభుత్వం ఒక పత్రికా ప్రకటనను తీసుకువచ్చింది.

భారత్‌లో నుంచే వస్తున్నాయనే అపోహను కల్పిస్తూ భారతీయ మొబైల్ నంబర్లను చూపిస్తూ దేశం బయటి నుంచి వచ్చే మోసపూరిత కాల్స్‌ను గుర్తించి వాటిని అడ్డగించడానికి ఒక వ్యవస్థను కేంద్ర ప్రభుత్వంతోపాటు టీఎస్‌పీస్ రూపొందించాయి. ఆ తరహా ఇన్‌కమింగ్ ఇంటర్నేషనల్ స్పూఫ్ కాల్స్‌ను అడ్డుకోవాల్సిందిగా టీఎస్‌పీస్‌కు ఆదేశాలు జారీ చేశారు.

ఈ ఏడాదిలో ఫిబ్రవరి 28 వరకు పోలీసు అధికార యంత్రాంగాలు ఇచ్చిన సమాచారం మేరకు కేంద్ర ప్రభుత్వం 7.81 లక్షలకు పైగా సిమ్ కార్డులను, 2,08,469 ఐఎంఈఐలను ఆపివేసింది.

అన్ని రకాల సైబర్ నేరాలకు సంబంధించిన, ముఖ్యంగా మహిళలు, పిల్లలపై ఒడిగట్టే నేరాలపై ప్రత్యేక శ్రద్ధ వహించడానికి వీలుగా 'జాతీయ సైబర్ నేరాల రిపోర్టింగ్ పోర్టల్' ను ఎ4అలో భాగంగా ప్రారంభించారు. ఈ పోర్టల్‌లో నమోదు చేసిన సైబర్ నేరాలు, వాటికి సంబంధించిన ప్రాథమిక సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్)లను నమోదు చేయడం, ఆ తరువాత తీసుకొన్న తదుపరి చర్యలు.. వీటిని చట్ట నిబంధనల ప్రకారం సంబంధిత రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన చట్ట అమలు ఏజెన్సీలు చూసుకొంటాయి.

ఆర్థిక మోసాలు చోటుచేసుకొన్నట్లు వెనువెంటనే తెలియజేయడానికీ, మోసగాళ్లు నిధులను స్వాహా చేయకుండా ఉండడానికీ 'సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్'ను ఎ4అ పరిధిలో 2021లో ప్రారంభించారు. ఇంతవరకు 13.36 లక్షలకు పైగా ఫిర్యాదులకు సంబంధించి రూ.4,386 కోట్ల కన్నా ఎక్కువ మొత్తాన్ని విముక్తం చేశారు. సైబర్ ఫిర్యాదులను ఆన్‌లైన్ మాధ్యమంలో దాఖలు చేసే ప్రక్రియ లో సాయాన్ని పొందడానికి '1930' అనే సుంకాన్ని చెల్లించనక్కరలేని (టోల్-ఫ్రీ) హెల్ప్‌లైన్ నంబరును ప్రవేశపెట్టారు.

ఎన్ఎమ్ఎన్ మాధ్యమం ద్వారా, ఎ4అ సోషల్ మీడియా అకౌంటు 'ఎక్స్' (ఇదివరకటి ట్విటర్) ఫేస్‌బుక ఇన్‌స్టాగ్రామ్ టెలిగ్రామ్ రేడియో ప్రచార ఉద్యమం ద్వారా.. ఇలా పలు మార్గాలలో సందేశాలను పంపుతున్నారు. అనేక మాధ్యమాలలో ప్రచారాన్ని నిర్వహించాలంటూ మైగవ్ ను ఆదేశించారు. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల సహకారంతో సైబర్ భద్రత వారం, భద్రత విషయాల్లో చైతన్య వారం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కౌమార దశలో ఉన్న వారి కోసం, విద్యార్థుల కోసం చిన్న పుస్తకాలను ప్రచురిస్తున్నారు. రైల్వే స్టేషన్లలో, విమానాశ్రయాల్లో, ఇతరత్రా డిజిటల్ బోర్డులలో సూచనలను అందిస్తున్నారు.

ఈ విషయాలను హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ లోక్ సభలో ఓ ప్రశ్నకు లిఖిత పూర్వకంగా ఇచ్చిన సమాధానంలో తెలిపారు.

భారత్ విత్తనాల బ్రాండ్

న్యూఢిల్లీ, మార్చి 25:మల్టీ స్టేట్ కోఆపరేటివ్ సొసైటీస్ (ఎంఎస్సీఎస్) చట్టం 2002 ప్రకారం భారతీయ బీజ శాకరీ సమితి లిమిటెడ్ (బీబీఎస్ఎస్ఎల్)ను సహకార మంత్రిత్వ శాఖ నెలకొల్పింది. పంటల దిగుబడి పెంచే ఉద్దేశంతో సహకార వ్యవస్థ ద్వారా 'భారత్ బీజ్' పేరుతో నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి, సేకరణ, పంపిణీ ప్రక్రియలను ఈ సంస్థ చేపడుతుంది. ఇప్పటి వరకు 19,674 సహకార సంఘాలు బీబీఎస్ఎస్ఎల్‌లో సభ్యత్వం పొందాయి. వాటిలో 334 సహకార సంఘాలు జార్ఖండ్‌కు చెందినవే ఉన్నాయి. బీబీఎస్ఎస్ఎన్ఎల్‌కు విత్తన లైసెన్స్‌ను జార్ఖండ్ ప్రభుత్వం జారీ చేసింది. అధిక నాణ్యత కలిగిన విత్తనాలను జార్ఖండ్‌లోని మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు సకాలంలో చేరవేసేందుకు సమర్థవంతమైన రవాణా సదుపాయాలను బీబీఎస్ఎస్ఎల్ ఏర్పాటు చేసింది.

నాణ్యమైన విత్తనాలను ఉపయోగించడంపై రైతులకు అవగాహన కల్పించేందుకు వివిధ పథకాల కింద రాష్ట్ర వ్యవసాయ విభాగాలు తమ వ్యవసాయ విస్తరణ సేవల ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. వాటిలో శిక్షణ కార్య

కలెక్టర్లకు చంద్రబాబు స్వీట్ వార్నింగ్

-త్వరలోనే మెగా డిఎస్సీ..
-ఎస్సీ వర్గీకరణతోనే నోటిఫికేషన్
-త్వరలోనే తల్లికి వందనం అందజేత
-కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో సీఎం చంద్రబాబు కీలక సూచనలు..
-కలెక్టర్లు జిల్లా ముఖ్య నిర్వహణాఅధికారులు..
-ఏసీ రూమ్‌లకు కలెక్టర్లు పరిమితం కావదన్న సీఎం..
-విజన్ 2047పై ప్రధానంగా కలెక్టర్లు దృష్టి పెట్టాలని సూచన..

అమరావతి, మార్చి 25: కలెక్టర్లు జిల్లా ముఖ్య నిర్వహణా అధికారులు అన్నారు చంద్రబాబు. ఏసీ రూమ్‌లకు కలెక్టర్లు పరిమితం కావద్దన్నారు.. విజన్ 2047పై ప్రధానంగా కలెక్టర్లు దృష్టి పెట్టాలన్నారు.. పెన్షన్లను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది అన్నారు.. సోలార్ పవర్‌లో భాగంగా 20 లక్షల

మందికి సోలార్ పవర్ ఇవ్వడంలో కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. భవిష్యత్ ను ప్లాన్ చేసే పనిలో కలెక్టర్లు ఉండాలని స్పష్టం చేశారు.. ప్రజల్లో అత్యంత ప్రభావం కలిగించే వ్యక్తి కలెక్టర్.. కెరీర్‌లో కలెక్టర్ , చీఫ్ సెక్రెటరీకి ఇవే ముఖ్యం అన్నారు..

ఎపి సచివాలయంలో నేడు ప్రారంభమైన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో సీఎం మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు ముఖ్యమంత్రి చంద్రబాబు గుడ్‌న్యూస్ చెప్పారు. మెగా డీఎస్సీపై కీలక ప్రకటన చేశారు. .. డీఎస్సీపై స్పష్టత ఇచ్చారు. వచ్చే నెల (ఏప్రిల్) మొదటి వారంలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ప్రకటిస్తామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణతోనే డీఎస్సీ పోస్టుల భర్తీ ఉంటుందన్నారు. పాఠశాలల ప్రారంభం నాటికి పోస్టింగ్‌లు ఇవ్వాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.

తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, ఇక, రొటీన్‌గా ఉంటే ఏడాది అవుతుంది.. మరో నాలుగేళ్లు కూడా గడిచిపోతాయి అన్నారు సీఎం .. ఈ ప్రభుత్వం.. సంక్షేమం.. అభివృద్ధి.. సుపరిపాలన ఈ మూడు అందరం కలిసి గాడిలో పెట్టాల న్నారు. రాష్ట్రాన్ని పునఃనిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని.. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన తమ విధానమని తెలిపారు. కలెక్టర్లు దర్పం ప్రదర్శించడం కాదని.. క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. సంక్షేమ పథకాలు లేకపోతే పేదరిక నిర్మూలన జరగదన్నారు. సంక్షేమం అమలు చేయాలంటే అభివృద్ధి జరగాలని అన్నారు. అప్పులు తెస్తే ఎంతకాలం కొనసాగిస్తామని ప్రశ్నించారు.

9 నెలల్లో అనేక హామీలు అమలు చేస్తూ వస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా రూ.4 వేలు పింఛన్ లేదు.. మనం ఇస్తున్నామన్నారు. దివ్యాంగులకు పింఛన్ రూ.6 వేలకు పెంచామని చెప్పుకొచ్చారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ అని అన్నారు. ప్రపంచంలోనే బెస్ట్ మోడల్‌తో అమరావతి అభివృద్ధి జరుగుతుందన్నారు. అన్న క్యాంటీన్లతో రూ.5కే భోజనం అందిస్తున్నామని.. దీపం-2 కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. చెత్త పన్నును తొలగించామని తెలిపారు. 2027కు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడించారు. మే నెల నుంచి తల్లికి వందనం పథకం అమలు చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

గుర్తుండాలి.. ప్రజలు ఆనందంగా ఉండాలంటే సంక్షేమం కావాలి.. పెన్షన్ల విషయం లో ప్రభుత్వం చాలా ఉదారంగా ఉంది.. కేవలం పెన్షన్ల కోసం ఏడాదికి 33 వేల కోట్లు అవుతోందని వెల్లడించారు. అమరావతి అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.. ప్రజల్ని ప్రోగ్రెస్ లో భాగస్వామ్యం చేయాలన్నారు.. 20 లక్షల మందికి సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేస్తాం.. ఎట్టి పరిస్థితుల్లో కలెక్టర్లు.. సోలార్ రూఫ్ టాప్ పై దృష్టి పెట్టాలన్నారు..

ప్రీ మాన్ సూన్ పోస్ట్ మాన్ సూన్ పై దృష్టి సారించాలి.. ప్రతి జిల్లా కలెక్టరు అరకు కాఫీ పై ఫోకస్ చేయాలన్నారు.. మరోవైపు, మే నెలలో తల్లికి వందనం ఇస్తాం.. త్వరలో విధి విధానాలు వస్తాయని తెలిపారు. 26 జిల్లాల కలెక్టర్ల పెర్ఫామెన్స్ పై సమీక్ష జరుగుతుందన్నారు. స్వర్ణాంధ్ర 2047.. వికసిత్ భారత్ పై ప్రధాని నరేంద్ర మోడీ దృష్టి పెట్టారు.. అందుకు అనుగుణంగా.. 175 నియోజకవర్గాలకు విజన్ డాక్యుమెంట్‌లు ఉంటాయన్నారు.. ఎమ్మెల్యే ఆ నియోజకవర్గానికి చైర్మన్ గా ఉంటారని తెలిపారు సీఎం చంద్రబాబు..

తిరుగులేని తీర్పు..

వైసీపీ ప్రభుత్వ పాలనను ప్రజలు ఆమోదించలేదని.. అందుకే ప్రజలు కూటమికి తిరుగులేని తీర్పు ఇచ్చారన్నారు. ఐదేళ్లకు ఒకసారి ప్రజలు తీర్పు ఇస్తారన్నారు. సమస్యల పరిష్కారంలో కలెక్టర్లది కీలక పాత్ర అని చెప్పుకొచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే అందరి లక్ష్యమని వెల్లడించారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని

నాలుగు నెలల్లో అమరావతి మాస్టర్ ప్లాన్ ఫైనల్

-అమరావతి నిర్మాణానికి టెండర్లు ఆహ్వానం
-రూ 43 వేల కోట్ల పనులకు త్వరలోనే శ్రీకారం
-వివరాలు వెల్లడించిన మంత్రి నారాయణ

అమరావతి, మార్చి 25: ప్రజల నుంచి అభిప్రాయం తీసుకుని మాస్టర్ ప్లాన్ నాలుగు నెలల్లో ఫైనల్ చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. మాస్టర్ ప్లాన్ అంటే రాబోయే 30 ఏళ్లను దృష్టిలో

పెట్టుకుని చేయాలని చెప్పారు. కొన్ని చోట్ల రోడ్ల పరిధిని పెంచడంపై అధికారులతో చర్చించినట్లు చెప్పారు. మెట్రో రైల్ కూడా మాస్టర్ ప్లాన్‌లో భాగమేనని తెలిపారు. 8 క్రాస్ రోడ్ల దగ్గర ఫ్లై ఓవర్లు ఉన్నాయని చెప్పారు. ఇక్కడ డబుల్ డెక్కర్ రోడ్లు ప్లాన్ చేసేలా ప్రజా ప్రతినిధులు తమ అభిప్రాయాలను చెప్పారని అన్నారు. టీడీఆర్ బాండ్ల విషయం అందరికీ తెలుసునని.. టీడీఆర్ బాండ్లపై అన్ని మున్సిపాలిటీల్లో స్పెషల్ డ్రైవ్ జరుగుతోందని తెలిపారు. త్వరలోనే ఈ సమస్యలు పరిష్కారం అవుతాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

ఏపీ రాజధాని అమరావతి లో మంత్రి నారాయణ మంగళవారం పర్యటించారు. నిర్మాణంలో ఉన్న కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శుల బంగ్లాలను, సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఏ రాష్ట్రానికి అయినా రాజధాని అవసరమని, ప్రస్తుతం రాజధాని లేని రాష్ట్రం ఏపీ మాత్రమేనని అన్నారు. ఇప్పటికే రూ. 43 వేల కోట్లకు టెండర్లు పిలిచామని చెప్పారు. అలాగే గతంలో నిర్మాణాలు చేపట్టిన అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఆల్ ఇండియా సర్వీస్ భవనాలు దాదాపు పూర్తయ్యాయని తెలిపారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా అనేక ఇబ్బందులు వచ్చాయన్నారు. ఐఐటీ మద్రాస్‌ను పిలిచి నిర్మాణాలు ప్రారంభమైన బిల్డింగ్ నాణ్యత పరిశీలించి, కాంట్రాక్టర్లతో చర్చించి కొన్ని సమస్యలు పరిష్కరించామన్నారు. 90 శాతం పనులు టెండర్లు పూర్తి అయ్యాయన్నారు. మొదట క్లీనింగ్‌తో పనులు మొదలు అయ్యాయన్నారు. ఇవాళ సెక్రెటరీ, ప్రిన్సిపాల్ కార్యదర్శి బంగళాలు పరిశీలించామన్నారు.

186 బంగాళాలు మంత్రులు, జడ్జీలు, కార్యదర్శులు ప్రధాన కార్యదర్శులకు వస్తున్నాయన్నారు. గెజిటెడ్ అధికారులకు 1440,ఎన్జీవో లకు 1995 నిర్మాణాలు వస్తున్నాయని తెలిపారు. అలాగే హై కోర్ట్ 16.85 లక్షల చదరపు అడుగులు వస్తుందన్నారు. అసెంబ్లీ 250 మీటర్ల ఎత్తులో ఉంటుందని, 15 రోజుల్లో కాంట్రాక్టర్ల మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని నారాయణ తెలిపారు.

ప్రజలపై ఒక్క పైసా భారం కూడా లేకుండా రాజధాని నిర్మాణం పూర్తి అవుతుందని, వరల్డ్ బాంక్.. ఎడిబి నుంచి రుణాలు తీసుకున్నామని మంత్రి నారాయణ తెలిపారు. ల్యాండ్ వాల్యూ పెరిగిన తర్వాత. అప్పు తీర్చడం జరుగుతుందన్నారు. ప్రజల డబ్బు వృధా చేస్తున్నారని ప్రతిపక్షం చెబుతోందని.. ఇది సరికాదని మంత్రి అన్నారు. మరోవైపు విశాఖ జిల్లా, భోగాపురం ఎయిర్ పోర్ట్ రోడ్ల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు వస్తాయని మంత్రి నారాయణ అన్నారు. ఇందుకోసం రోడ్ల విస్తరణ చేయాల్సి ఉందని అన్నారు. ఈ ప్రాంతాల్లో తాగునీటి సమస్య కూడా ఎక్కువగా ఉందని తెలిపారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ, ఇతర ట్రాఫిక్ సమస్యలపై నాలుగు రోజుల క్రితం విశాఖ స్థానిక నేతలతో చర్చించామన్నారు. వీఎంఆర్డీఏ పరిధి మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష చేశామని తెలిపారు. ఫైనల్ చేసిన మాస్టర్ ప్లాన్‌ను ఆన్‌లైలో ఉంచుతామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

ఆహ్వానము
త్రివేణి సాహితీ సంఘం
కెవిటి స్పోర్ట్స్ క్లబ్
కల్పన ఫౌండేషన్
సంయుక్తంగా నిర్వహిస్తున్న
శ్రీ విశ్వావసు నామ సంవత్సర
39వ ఉగాది కవి సమ్మేళనం
స్థాపితం 1987
సభాధ్యక్షులు: శ్రీ గుంటి దయానందు చిత్రకారుడు
ముఖ్య అతిథి: శ్రీ కందుకూరి శ్రీరాములు గారు ప్రముఖ కవి,అధ్యక్షుడు తెలంగాణ రచయితల సంఘం జంటనగరాలు
విశిష్ట అతిథి: శ్రీ డా.బెల్లంకొండ సంపత్ కుమార్ గారు ప్రముఖ కవి, ప్రధాన కార్యదర్శి తెలంగాణ రచయితల సంఘం జంటనగరాలు
శ్రీ గుండెల్లి ఇస్తారి గారు ప్రముఖ కవి
శ్రీ సీత సత్యనారాయణ గారు చైర్మన్ మార్కండేయ దేవాలయ ధర్మకర్తల మండలి
శ్రీ తడక యాదగిరి గారు వ్యవస్థాపక అధ్యక్షులు త్రివేణి సాహితీ సంఘం
శ్రీ పట్నం కృష్ణకుమార్ గారు మాజీ అధ్యక్షులు త్రివేణి సాహితీ సంఘం
శ్రీ కర్నాటి బాలసుబ్రమణ్యం గారు కవులకు సన్మాన దాత, అధ్యక్షులు కేవిటీ స్పోర్ట్స్ క్లబ్
శ్రీ భారతలవకుమార్ గారు మాజీ ఉప సర్పంచ్. భూదాన్ పోచంపల్లి
ఆదివారం 30-3-2025 న సాయంత్రం 6:గంటలకు
వేదిక : మార్కండేశ్వర స్వామి దేవాలయ ఆవరణ
భూదాన్ పోచంపల్లి
గమనిక:కవి సమ్మేళనంలో పాల్గొనే కవులు గంట ముందుగా వచ్చి పేరు నమోదు చేసుకోగలరు.
తప్పనిసరిగా మీ రచనా ప్రతిని నిర్వహకులకు అందించవలెను.
గుంటి దయానందు అధ్యక్షులు 9985898063
గజ్జెల రామకృష్ణ ప్రధాన కార్యదర్శి 8977412795

భారత్‌పై మరోసారి నోరు పారేసుకున్న కెనడా

-సా ర్వత్రిక ఎన్నికల్లో భారత్ జోక్యం చేసుకునే అవకాశం ఉందని ఆరోపణ

న్యూ దిల్లీ మార్చి 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);భారత్‌పై కెనడా మరోసారి నోరు పారేసుకుంది. ఆ దేశంలో త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో భారత్ జోక్యం చేసుకునే అవకాశం ఉందని ఆ దేశ స్పై ఏజెన్సీ ఆరోపించింది. భారత్‌తోపాటు చైనా, రష్యా, పాకిస్థాన్ దేశాలు కూడా ఆ ప్రయత్నం చేయొచ్చన్న అనుమానాలు వ్యక్తం చేసింది.

కెనడియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ డిప్యూటీ డైరెక్టర్ వానెస్సా లాయిడ్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.'త్వరలో మా దేశంలో జరగబోయే ప్రజాస్వామ్య ప్రక్రియలో జోక్యం చేసుకునేందుకు పీఆర్‌సీ (పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా) ఏఐ ఆధారిత సాధనాలను ఉపయోగించే అవకాశం ఉందని మాకు సమాచారం ఉంది. ఈ ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకునే ఉద్దేశం, సామర్థ్యం భారత ప్రభుత్వానికి కూడా ఉందని మేం భావిస్తున్నాం. రష్యా, పాకిస్థాన్ దేశాల కూడా ఆ ప్రయత్నాలు చేయొచ్చు' అని లాయిడ్ ఆరోపించారు.కాగా.. గతంలో కెనడా ఇలాంటి ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. 2019, 2021లో జరిగిన ఎన్నికల్లో భారత్, పాకిస్థాన్ దేశాలు జోక్యం చేసుకున్నట్లు కెనడా సెక్యూటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ ఆరోపణ చేసింది.

ఈ ఆరోపణలపై ఆ దేశం దర్యాప్తునకు ఆదేశించింది. ఈ దర్యాప్తులో భారత్ జోక్యం చేసుకోలేదని తేలింది. కెనడా ఎన్నికల్లో భారత్ జోక్యం చేసుకోలేదని, ప్రధాని జస్టిన్ ట్రూడో విజయంలో ఆ దేశ పాత్ర ఏమీ లేదని కెనడా విచారణాధికారులు వెల్లడించారు. 2021లో జరిగిన జాతీయ ఎన్నికల్లో భారత్ జోక్యం చేసుకోలేదని గుర్తించామని కెనడా సీనియర్ అధికారుల బృందం పేర్కొన్నది. అయితే గత రెండు ఎన్నికల్లో చైనా జోక్యం చేసుకున్నట్లు గుర్తించామని కెనడా ఇంటెలిజెన్స్ ఏజెన్సీ తెలిపింది. మరోవైపు కెనడా ఎన్నికల్లో జోక్యం చేసుకున్నట్లు గతంలో వచ్చిన ఆరోపణలను ఇండియా అప్పట్లోనే కొట్టిపారేసింది. ఇతర ప్రజాస్వామ్య దేశాల వ్యవహారంలో జోక్యం చేసుకోబోమని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఇప్పుడు మరోసారి భారత్‌పై ఒట్టావా అలాంటి ఆరోపణలే చేయడం గమనార్హం.

లగ్గం వేడుకల్లో ఆంక్షలు - డీజేలు, ప్రీవెడ్డింగ్ షూట్స్ నిషేధం

ఆదిలాబాద్, మార్చి 25 :వావాహ వేడుకలు రోజురోజుకు శ్రుతిమించుతూ సంస్కృతి, ఆచారాలు కనుమరుగవుతున్ననేపథ్యంలో లంబడా గిరిజన పెద్దలు నిషేధాజ్ఞలు విధిస్తూ తీర్మానాలు చేయడం ఆదిలాబాద్ జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. సంపన్న, పేద వర్గాల మధ్య పెళ్లి వేడుకలు, కానుకలు కుటుంబాల మధ్య చిచ్చు రేపు తుండడంపై లంబాడా గిరిజన సంఘాల నేతలు సమావేశమై పలు ఆంక్షలతో కూడిన తీర్మానాలు చేశారు.

గతంలో సంప్రదాయబద్ధంగా ఎలాంటి ఖర్చులు లేకుండా సాదాసీదాగా పెళ్లిళ్లు జరిగేవి. ఇప్పుడు మాత్రం పెళ్లికి ముందే అసభ్యకరమైన ప్రీ వెడ్డింగ్ షూట్ లు, హల్దీ ఫంక్షన్లు, డీజే సౌండ్స్ తో పేరంటాలు సాధారణ తంతుగా మారాయి. వీటివల్ల లక్షల్లో ఖర్చు పెరగడమే గాక పేద, ధనిక కుటుంబాల మధ్య అసమానతలు రేకెత్తిస్తున్నాయి. లక్షల్లో కానుకలు, 20 తులాల పైనే బంగారం డిమాండ్ చేయడంతో పెళ్లి జరిగిన కొన్ని రోజులకే పచ్చని కాపురాలు కూలిపోతున్నాయి. సంస్కృతి సంప్రదాయాలు కనుమరుగవుతుండడం వల్ల కఠిన పరిమితులతో నిషేధాలు విధించామని లంబాడ హక్కుల సంఘం రాష్ట్ర కన్వీనర్ భరత్ చౌహాన్ తెలిపారు. బంజారాల పెళ్లి వేడుకల ఆడంబరాలపై విధించిన నిషేధ పరిమితులు అమల్లోకి వస్తున్నాయని ఆయన వివరించారు.

పెళ్లి వేడుకకు ముందు హల్దీ ఫంక్షన్ కు లక్షల్లో డబ్బులు వృథా చేస్తుండడంతో ఎక్కడ హల్దీ ఫంక్షన్ జరిగినా సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని, డీజే సౌండ్ తో డ్యాన్సులు చేయడం నిషేధించామని భరత్ చౌహాన్ తెలిపారు. తమ కుల సంఘం ఆధ్వర్యంలో చేసిన తీర్మానాలను వివరించారు. ముఖ్యంగా పెళ్లికి ముందు కట్నం కానుకలు ఎక్కువగా డిమాండ్ చేయవద్దని, వధువుకు సరిపడా మూడు తులాల బంగారం, అబ్బాయి చేతి ఉంగరానికి పది గ్రాముల గోల్డ్ మాత్రమే మాట్లాడుకోవాలని, ఇంతకుమించి అంగీకారయోగ్యం కాదని స్పష్టం చేశారు.

కులపెద్దల సమక్షంలోనే నిశ్చితార్థం

కుల పెద్దల సమక్షంలోనే నిశ్చితార్థం నిర్వహించాలని సంఘం తీర్మానించింది. తీర్మానాలు ఉల్లంఘించే వారిపై జరిమానాలు కూడా విధిస్తామని భరత్ చౌహాన్ స్పష్టం చేశారు. సంప్రదాయాలు పాటించేలా తాము పలు షరతులతో పెళ్లిళ్లు జరిపేలా చూస్తున్నామని, ఇందుకు గ్రామాల్లో సైతం సానుకూల స్పందన లభిస్తుందని బంజారా సంఘం నాయకులు తెలిపారు. వచ్చే నెలలో జరిగే బంజారాల సంఘం కీలక సమావేశంలో పలు అంశాలు చర్చిస్తామన్నారు.

అక్రమంగా బోర్ వాడుతున్న అపార్ట్మెంట్ వాసులపై చర్యలు తీసుకోవాలి

ఖమ్మం, మార్చి 25: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మంనగరం 36వ డివిజన్ ట్రంక్ రోడ్ లో ఓ అపార్ట్మెంట్ నిర్వాహకులు ప్రభుత్వ నిధుల ద్వారా మంజూరైన బోరును ఆక్రమించి వాడుకుంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా అవసరాల రీత్యా రోడ్డు పక్క భాగంలో 10 ఏళ్ళ క్రితం మంజూరైన బోరింగ్, రోడ్డు విస్తరణలో తీసివేసే పరిస్థితి వచ్చింది. పక్కనే నిర్మాణంలో ఉన్న సీతారామ ఆర్కేడ్ సైట్ ఓనర్, బిల్డర్ కన్ను పడింది.

మున్సిపల్ అధికారులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే అప్పటి బిఆర్ఎస్ నాయకుల అండదండలతో, పలుకుబడితో ప్రభుత్వ నిధులతో ఏర్పాటుచేసిన బోర్ ని అక్రమంగా అపార్ట్మెంట్ వాసులు వాడుతుండడంతో ఆ ప్రాంతంలో ఉన్న డ్రైవర్లు, చుట్టుపక్కల ఉన్న వ్యాపార వర్గాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అపార్ట్మెంట్ వాసులకు, వ్యాపార వర్గాలకు రాజీ కుదిర్చి ఉన్న నల్ల ఏర్పాటు చేసినప్పటికీ దానిపై పెత్తనం మాత్రం ప్రైవేట్ వ్యక్తులు ఉండడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేసవికాలం సంభవించడంతో ప్రస్తుతం నీటి అవసరం రీత్యా తమకు తమ బోరును తిరిగి ఇప్పించాలని స్థానికులు ట్రంక్ రోడ్ బోరు సెంటర్లో నిరసన చేపట్టారు. తక్షణమే ప్రజాప్రయోజనాల రీత్యా అక్రమంగా వాడుకుంటున్నా బోర్ కనెక్షన్ ను తొలగించి తమకు అందుబాటులోకి తీసుకొని రావాలని కోరుతున్న స్థానిక ప్రజలు.

సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ వల్లూరు క్రాంతి

– పదిమంది వైద్యులకు షోకాజ్ నోటీసులు.
–విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు.
––సిబ్బంది, వైద్యులు సమయపాలన పాటించాలి.
-అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అవుతున్న సిబ్బంది ని కమిషనర్ కార్యాలయానికి సరెండర్.

సంగారెడ్డి మార్చి 25(నేటి నిజం ప్రతినిది)సంగారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని బయోమెట్రిక్ హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా సుమారు పదిమంది వైద్యులు క్యాజువల్ లీవులు ఎక్కువగా తీసుకున్నట్లు , రోజువారీ విధులకు గైర్హాజరయినట్లు కలెక్టర్ గుర్తించారు. వారికి షోకాజ్ నోటీసులు జరీ చేయాలనీ, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ అనుమతి లేకుండా ఎక్కువ రోజులుగా విధులకు హాజరు గాని వైద్యాధికారులను డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ శాఖ కార్యాలయానికి సరెండర్ చేయాలని సూపరిండెంట్ను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రి లోని అన్ని వార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. సిబ్బంది ఉదయం 9:15 వరకు విధులకు హాజరుకావాలని, ప్రతి రోజు సిబ్బంది వైద్యుల హాజరును పరిశీలించాలని ఆసుపత్రి సూపరిండెంట్ ను ఆదేశించారు.వైద్యులు, సిబ్బంది తమ విధులు, బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ఆస్పత్రి కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఆస్పత్రిలో రోగులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని సూచించారు. సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి లో రోగుల సహాయకులకు కార్పొరేట్ సామాజిక బాధ్యత (ఆూఖీ) నిధులు ఉపయోగించి నిర్మించే ప్రత్యేక వసతి భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు . ఆసుపత్రికి వచ్చే రోగులకు తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి చేపట్టాల్సిన మార్పుల పై కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రోగులతో మాట్లాడారు. రోగులకు ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇన్ పేషెంట్ గా చేరిన వారికి అందిస్తున్న భోజనం, పాలు, బ్రెడ్ ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. రోగులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని సిబ్బందికి ఆదేశించారు . అనంతరం ఆసువత్రిలోని ఫి జియోథెరవీ కేంద్రాన్ని,దంతవైద్య విభగాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఫిజియోథెం పీ కేంద్రంలో అవసరమైన పరికరాలను ఏర్పాటు కు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో ప్రతి ఉద్యోగి తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ అనిల్ కుమార్ , వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికీ తన అభిప్రాయాలను వెల్లడించే స్వేచ్ఛ ఇచ్చింది

- కానీ దానికి ఒక పరిమితి ఉంటుంది.. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే

ముంబయ్ మార్చి 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే పై స్టాండప్ కమెడియన్ కునాల్ కమ్రా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఆదివారం జరిగిన కామెడీ షోలో కమ్రా మాట్లాడుతూ.. థాణే నుంచి వచ్చిన ఓ నాయకుడు.. బీజేపీతో చేతులు కలిపి శివసేనను చీల్చేశాడని, అతడు దేశద్రోహి అని వ్యాఖ్యానించారు.

ఆయన వ్యాఖ్యలు మహా రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై ఏక్‌నాథ్ షిండే తొలిసారి స్పందించారు. కమెడియన్ వేసిన సెటైర్ తనకు అర్థమైందని, అయితే దేనికైనా పరిమితి ఉండాలని వ్యాఖ్యానించారు.బీబీసీ మరాఠీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో షిండే మాట్లాడుతూ.. 'ప్రతీ వ్యక్తి ఒక నిర్దిష్ట స్థాయిని కొనసాగించాలి. లేదంటే చర్య ప్రతిచర్యకు కారణమవుతుంది. భారత రాజ్యాంగం ప్రతీ పౌరుడికీ తన అభిప్రాయాలను వెల్లడించే స్వేచ్ఛ (ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్) ఇచ్చింది. కానీ దానికి ఒక పరిమితి ఉంటుంది. నాపై ఇలాంటి సెటైర్లు వేయడానికి కమ్రా సుపారి తీసుకున్నట్లు ఉంది' అని షిండే వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛ ముఖ్యమని.. కానీ వేరే వారి తరఫున ఇతరుల గురించి ఇలా తప్పుగా మాట్లాడటం సరికాదన్నారు.

శ్రీవారి ఆలయంలో ఆగమోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుపతి, మార్చి 25:తిరుమల శ్రీవారి ఆలయంలో మార్చి 30వ తేదీన ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఆగమోక్తంగా జరిగింది. ఈసందర్భంగా ఆలయం వెలుపల టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడుతో కలిసి టీటీడీ ఈవో జె. శ్యామలరావు మీడియాతో మాట్లాడుతూ? సాధారణంగా ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో కప్పి ఆలయ శుద్ధి నిర్వహించారని చెప్పారు.

ఈ ఆగమ ప్రక్రియలో నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. ఆ తరువాత స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో పలువురు బోర్డు సభ్యులు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, ఇతర ఆలయ అధికారులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో భారీ అగ్నిప్రమాదం.. 40 వేల మిర్చి బస్తాలు దగ్ధం

జగ్గయ్యపేట మార్చి 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. జగయ్యపేట మండలం తొర్రగుంటపాలెంలోని మిర్చి కోల్డ్ స్టోరేజీ గోడౌన్‌లో మంటలు చెలరేగాయి. క్రమంగా అవ

ఫోక్సో నిందితులను వెంటనే రిమాండ్ చేయాలి

- వీరనారీమణులఆశయ సాధనసమితి జిల్లాఅధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి

ఖమ్మం, మార్చి 25 (నేటినిజం ప్రతినిధి) : ప్రేమ పేరుతో మాయ మాటల ద్వారా మైనర్ బాలికను ప్రలోభాపర్చి, శారీరకంగా అనుభవించడమే కాకుండా నగ్నంగా ఆమె ఫోటోలు, వీడియోలు తీసి పెళ్లికి నిరాకరిస్తున్న ప్రధాన నిందితుడు, తల్లితండ్రులైన ఇతర నిందితులను వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించాలని వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి, ఉపాధ్యక్షురాలు జ్యోతి లు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మైనర్ బాలికను మోసం చేసి శారీరకంగా అనుభవించి ఆపై కొట్టి తిట్టడమే కాకుండా బెదిరిస్తున్న అంశాలపై ఈనెల 18న పోలీస్ కమిషనర్, 20వ తేదీన జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని తెలిపారు. మైనర్ బాలిక ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండల కేంద్రంలో నివాసి ఆమెకు 15 సంవత్సరాల వయసు ఉండగా సదరు ప్రధాన నిందితుడు భూక్య నిఖిల్ కాగా ఈ విషయం గురించి అతని తల్లిదండ్రులు శంకర్ లాల్ (ప్రభుత్వ ఉపాధ్యాయుడు) సుజాత లకు చెప్పగా 2023వ సంవత్సరం ఆగస్టు నెల 20వ తేదీన పెద్దల సమక్షంలో ఎంగేజ్మెంట్ జరిపారు, దీని అనంతరం తమ కొడుకు సాఫ్ట్వేర్ ఇంజనీర్, అతడికి 50లక్షలు కట్నం, ఒక కారు, 20తులాల బంగారం ఇస్తామని సంబంధాలు వస్తున్నాయని నా పెళ్ళికి నిరాకరించారు, బెదిరించారు కొట్టారు. దీనిపై పోలీసులు ఫోక్సో ఆక్ట్ కింద కేసు నమోదు చేసి, ఇప్పటివరకు నిందితులను రిమాండ్ చేయలేదని తెలిపారు. ఇప్పటికైనా విచారణ జరిపి, తక్షణమే ఫో క్సో కేసు నిందితులను అరెస్ట్ చేసి, రిమాండుకు తరలించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే భర్త కేసు విషయంలో జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని, ఇదే నిజమైతే ఒక మైనర్ బాలికను మోసం చేసిన వారిలో పోలీసులు కూడా ఒకరవుతారని విమర్శించారు. నిష్పక్ష పాతంగా, పారదర్శకంగా కేసు విచారణ జరిపి, నిందితులను రిమాండ్ చేయాలని కోరారు. ఇప్పటికే ఈ విషయంపై ఎస్సీ, ఎస్టీ, మానవ, మహిళా కమిషన్లకు ఫిర్యాదు చేశామని, త్వరితగతిన రిమాండ్ చేయని పక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో దశలవారీ నిరసన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు.

వేడినీటి బకెట్ లో పడి బాలుడి మృతి

హైదరాబాద్, మార్చి 25:: జవహర్ నగర్ లో విషాదం చోటుచేసుకుంది. ఆడుకుంటున్న బాలుడు వేడినీటి బకెట్లో పడడంతో గాయాలై చికిత్సపొందుతూ ఇవాళ మృతిచెందాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సెదయ్య తెలిపిన వివరాల ప్రకారం? జవహర్ నగర్ కార్పొరేషన్ బాలాజీనగర్ మార్కెట్ లైన్ కాటి నర్సింహా భార్య సుమలత ఇద్దరు కుమారులతో కలిసి నివాసముంటున్నారు. నర్సింహా స్థానికంగా కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల పిల్లలను చూడటానికని సుమలత తల్లి పులమ్మ నర్సింహా ఇంటికి వచ్చింది. ఈనెల 23న నమీవావంలో ఉన్న నర్సింహా సోదరుడు సాయి ఇంటికి పుల్లమ్మ మనమడు కాటి బన్నీ (4)ని తీసుకుని వెళ్ళింది.

స్నానానికి వాటర్ హీటర్ ను పెట్టిన సాయి కుటుంబ సభ్యులు హీటర్ తీసి బకెట్ ను అక్కడే ఉంచారు.

కుటుంబ సభ్యులు మాటామంతిలో పడ్డారు. ఈ క్రమంలో బన్నీ వెనక నుంచి ఆడుకుంటూ వేడినీటి బకెట్ వద్దకు వెళ్ళి ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయాడు. వెంటనే గమనించిన కుటుంబసభ్యులు బన్నీని బయటకు తీసి చూడగా ఛాతీభాగం కాలిపోయింది. వెంటనే స్థానికంగా హాస్పిటల్ కు తరలించారు. మెరుగైన వైద్యం కోసం గాంధీ దవాఖానాకు తరలించగా.. చికిత్స పొందుతూ ఇవాళ ఉదయం మరణించాడు. అల్లారుముద్దుగా ఆడుకుంటూ ఇంట్లో సందడిగా ఉండే చిన్న కుమారుడు బన్నీ మరణించడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. ఈ మేరకు కుటుంబ సభ్యులు జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఐటీ, అడ్వాన్స్డ్ కోర్సుల్లో నైపుణ్యాభివృద్ధి- సిస్కోతో ఎపి ప్రభుత్వం ఒప్పందం

అమరావతి, మార్చి 25:ఉండవల్లి -రాష్ట్రంలోని వివిధ విద్యాసంస్థల్లో ఉన్నత విద్య (డిగ్రీ, ఇంజనీరింగ్), వృత్తివిద్య అభ్యసిస్తున్న విద్యార్థుల్లో ఐటీ, అడ్వాన్స్డ్ టెక్నాలజీ నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రఖ్యాత ఐటీ సంస్థ సిస్కో, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నడుమ ఒప్పందం కుదిరింది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఉండవల్లి నివాసంలో నేడు ఇరువర్గాల ప్రతినిధులు ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం సిస్కో విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలను విస్తరించడానికి నెట్‌వర్కింగ్, సైబర్ సెక్యూరిటీ, ఏఐ వంటి రంగాలలో అత్యాధునిక కంటెంట్‌ను అందిస్తుంది.

అధికారుల్లోనూ డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించనుంది. ఆంధ్రప్రదేశ్ అంతటా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లను అందిస్తుంది. ఏ కోర్సుల్లో శిక్షణ అందించాలో ఉన్నత విద్యాశాఖ నుంచి ప్రాధాన్యతల ఆధారంగా కోర్సుల జాబితాను ఖరారు చేస్తారు. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యనభ్యసించే విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్యను ప్రోత్సహించడమే ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. ఈ ఒప్పందం ద్వారా 50వేల మంది యువతకు డిజిటల్, ఐటీ నైపుణ్యాభివృద్ధికి సిస్కో శిక్షణ అందించనుంది. నైపుణ్యం కలిగిన మానవ వనరుల కోసం పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడం, ఉపాధిని పెంపొందించడమే ఈ సహకారం లక్ష్యం. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యం సామర్థ్యాన్ని పెంపొందించేలా సిస్కో వర్చువల్ విధానంలో ఔవబింఞజీట పోర్టల్ ద్వారా స్వీయ-అభ్యసన, బోధకుల నేతృత్వంలో ఇండస్ట్రీ ఎక్స్‌పోజర్ ప్రాక్టికల్ ఎక్స్ పీరియన్స్ కోర్సుల్లో శిక్షణ ఇస్తుంది. విద్యార్థులకు ఆయా సంస్థల డిమాండ్ ఆధారిత కోర్సుల్లో శిక్షణా కార్యక్రమాలను డిజైన్ చేస్తారు. మారుతున్న సాంకేతికలకు అనుగుణంగా ముందస్తు అవసరాలకు సరిపడా సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ నైపుణ్యాలను అభివృద్ధి చేయాలన్న ఏపీ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ శిక్షణ కార్యక్రమాలు ఉంటాయి.

సెల్ఫ్ లెర్నింగ్ కోర్సుల్లో అవగాహన పెంచడం, విద్యార్థులను ప్రోత్సహించడం ముఖ్య ఉద్దేశం. వివిధ ప్రభుత్వ విభాగాల్లో అవసరాలకు అనుగుణంగా లెర్నర్ పార్టిసిపేషన్, కాంపిటీషన్స్, ఫ్యాకల్టీ ట్రైనింగ్, వర్క్ షాప్స్ నిర్వహణ వంటివి ఏపీఎస్ఎస్ డీసీ చేపడుతుంది. ఆయా కోర్సుల్లో విజయవంతంగా శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులు, ఉద్యోగులకు సిస్కో సర్టిఫికెట్లను జారీచేస్తుంది. ఏపీఎస్ఎస్ డీసీ ద్వారా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్ లను అందిస్తారు. ఐటీ కెరీర్ లో యువతులకు మద్దతు నిచ్చే ఉమెన్ రాక్ ఐటీ (డబ్ల్యూఆర్ఐటీ), అధునాతన టెక్నాలజీలో యువత, విద్యార్థులకు మద్దతునిచ్చే ఫైండ్ యువర్ సెల్ఫ్ ఇన్ ద ఫీచర్(ఎఫ్‌వైఐఎఫ్) వంటి ప్రోగ్రామ్ లను సిస్కో సీఎస్ఆర్ నిధుల ద్వారా అందిస్తుంది. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండీ, సీ ఈవో జి.గణేష్ కుమార్, ఏపీఎస్ఎస్ డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, సిస్కో సీనియర్ వైస్ ప్రెసిడెంట్, గ్లోబల్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ దేడ్రిచ్, గవర్నమెంట్ అఫైర్స్ డైరెక్టర్ హరీశ్ కృష్ణన్, సేల్స్ బిజినెస్ డెవలప్ మెంట్ డైరెక్టర్ కె. వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మేం ప్రభుత్వ భూమిని కబ్జా చేయలేదు

- నిషిజా ఎస్టేట్ యాజమాన్యం

హైదరాబాద్, మార్చి 25:ఘట్‌కేసర్ గట్టు మైసమ్మ ఆలయ సమీపంలోని ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లు వచ్చిన వార్తలను నిషిజా ఎస్టేట్స్ యాజమాన్యం ఖండించింది. తమపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని ఆ సంస్థ యజమాని గంగాధర్ తెలిపారు.

నిషిజా ఎస్టేట్ పేరుతో ఘట్‌కేసర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నెం. 543/3, 543/4, 543 /5, 543/6, 543/7, 543/8, 543/9 లోని 123 ఎకరాలలో వెంచర్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు గంగాధర్ తెలిపారు. హెచ్ఎండీఏ, రెరా అనుమతులతో పాటు మైనింగ్, బ్లాస్టింగ్ అనుమతులు సైతం కలిగి ఉన్నట్లు తెలిపారు. మా వెంచర్ పరిధిలో తూర్పున ఘట్ కేసర్ గట్టు మైసమ్మ ఆలయం, పడమర దిక్కున 543/2 సర్వే నెంబర్ లో ప్రభుత్వ భూమి 18 ఎకరాలు ఉందని గతంలో ప్రభుత్వ భూమికి నాటి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ సమక్షంలో హద్దులు ఏర్పాటు చేసి బోర్డులు నాటినట్లు చెప్పారు. ప్రభుత్వ భూమి చుట్టూ నిషిజా యాజమాన్యం ప్రహరీ గోడ నిర్మాణం చేసినట్లు తెలిపారు. ఘటకేసర్ గట్టు మైసమ్మ దేవాలయానికి సంబంధించిన భూమి కానీ, మరో వైపు ఉన్న ప్రభుత్వ భూమిని కానీ కబ్జా చేయలేదని వివరించారు. తాము ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. తమపై అనవసరంగా తప్పుడు ఆరోపణలు చేస్తూ, సంస్థ పరువుప్రతిష్టలకు భంగం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. వారిపై పరువు నష్టం దావా వేస్తామని తెలిపారు.

ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలం : తుమ్మల వీరారెడ్డి

నల్గొండ, మార్చి 25:కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని సీపీఎం పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కట్టంగూర్ తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రూ.12 వేలు ఇస్తామని చెప్పి అనేక కొర్రీలు పెట్టి ఇవ్వడం లేదన్నారు. గ్రామాల్లో భూములు లేక ఉపాధి కరువై పట్టణాలకు వలస వెళ్లి అడ్డా కూలీలుగా ఉపాధి పొందుతున్న పేదలకు ఉపాధి హామీ చట్టాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం కొత్త పింఛన్లు మంజూరు చేయాలన్నారు. అనంతరం తాసీల్దార్ గుగులోతు ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళీధర్, మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, నాయకులు గడగోతజు రవీంద్రాచారి, కట్ట బక్కయ్య, జాల రమేశ్, ఊట్కూరు యాదయ్య, ఊట్కూరు సుజాత, శీను, జాల రమేశ్, నంద్యాల రాంరెడ్డి, చిలుముల కృష్ణ, పెంజర్ల కృష్ణ పాల్గొన్నారు.

66 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం : డీఎస్పీ రాజశేఖర్‌రాజు

హైదరాబాద్, మార్చి 25:ప్రభుత్వం పేదల కోసం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ రాజశేఖర్‌రాజు తెలిపారు. మంగళవారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య ఈ నెల 21న కొత్తగూడెం గ్రామ పరిధిలో పెట్రోలింగ్ చేస్తుండగా గ్రామ శివారులో రోడ్డు పక్కన లారీ, బొలోరో వాహనాలను ఆపుకుని అనుమానస్పదంగా ఉండగా వాటిని తనిఖీ చేయగా 66 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు.

పోలీసులను చూసి బియ్యం అక్రమ రవాణా చేస్తున్న వారు పారిపోగా లారీ డ్రైవర్ అమ్మోరును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. అరెస్ట్ చేసిన నిందితుడిని విచారించగా నర్సింహారావు, నరేందర్, చంద్రశేఖర్, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రెండు కేసుల్లో నిందితులు నాగిరెడ్డి, చంద్రశేఖర్, మధులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కాగా ఈ రేషన్ బియ్యాన్ని కాకినాడ పోర్టుకు తరలిస్తుండగా నిందితులు వెల్లడించారని, దీనికి సంబంధించి మరింత లోతుగా విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో రూరల్ సీఐ పీఎన్‌డీ.ప్రసాద్, సాగర్ సీఐ బీసన్న, ఎస్ఐలు లక్ష్మయ్య, సంపత్ పాల్గొన్నారు.

వివాహ పర్యాటకం

న్యూఢిల్లీ, మార్చి 25:పెళ్లిళ్లు చేసుకోదలచిన వారికి కావాల్సిన అన్ని వసతులను కల్పిస్తూ పర్యాటక స్థలాలను తీర్చిదిద్దడం సహా.. పర్యాటక స్థలాలను, తత్సంబంధిత ఉత్పాదనలను అభివృద్ధి పరచడానికీ, ప్రోత్సహించడానికి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంత పాలనాయంత్రాంగాలు చర్యలు తీసుకొంటున్నాయి. భారత్‌లో వెడ్డింగ్ టూరిజం సహా వేర్వేరు పర్యాటక సంబంధ ఉత్పాదనలను ప్రోత్సహించే దిశగా రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంత పాలనా యంత్రాంగాలు చేస్తున్న ప్రయత్నాలకు తోడు పర్యాటక మంత్రిత్వ శాఖ కూడా తన వంతు కార్యక్రమాలను చేపడుతోంది."ఇండియా సేస్ ఐ డూ" పేరిట ఒక ప్రచార కార్యక్రమాన్ని పర్యాటక శాఖ ప్రారంభించింది. ప్రపంచ వేదికపై భారత్‌ను ఒక ప్రతిష్ఠాత్మక పెళ్లిళ్ల ప్రధాన కేంద్రంగా నిలపాలనేదే ఈ ప్రచార కార్యక్రమం ఉద్దేశం. డిజిటల్ మాధ్యమంలో మార్కెటింగ్ నిర్వహణ, వెబ్‌సైట్, సామాజిక మాధ్యమాల ఆధారిత ప్రచారం, విశేష ప్రభావాన్ని కలిగించగల ప్రముఖుల సేవలు, ఆన్‌లైన్ యాక్టివేషన్ల ద్వారా ముందుకు దూసుకుపోవాలనేదే ఈ ప్రచార ఉద్యమం ధ్యేయం.

పర్యాటక మంత్రిత్వ శాఖ.. రాజస్థాన్ ప్రభుత్వ పర్యాటక విభాగం, భారత వాణిజ్య, పారిశ్రామిక మండళ్ల సమాఖ్య (ఫిక్కీ) సహకారంతో 2024 మే 5న జైపూర్‌లో గ్రేట్ ఇండియా ట్రావెల్ బజార్‌తోపాటే 'వెడ్ ఇన్ ఇండియా' ఎక్స్‌పోను కూడా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భారత్‌తోపాటు విదేశాల వెడింగ్ ప్లానర్లు, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రసార మాధ్యమాలు, దేశీయ టూర్ ఆపరేటర్లు, అంతర్జాతీయ టూర్ ఆపరేటర్లు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు పాల్గొన్నాయి.

పెళ్లిళ్ల నమోదు ప్రక్రియను వేర్వేరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల స్థానిక పాలనా యంత్రాంగాలు నిర్వహిస్తాయి.

ఈ నమాచారాన్ని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెఖావత్ ఈ రోజు లోక్‌సభకు లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో తెలిపారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : రెడ్ క్రాస్ సొసైటీ

మెదక్, మార్చి 25: స్వచ్ఛంద సంస్థల ద్వారా నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రెడ్ క్రాస్ సొసైటీ, వీఎస్టీ పరిశ్రమ ప్రతినిధులు కోరారు. మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లిలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, వీఎస్టీ పరిశ్రమ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 300 మందికిపైగా ప్రజలకు వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణమూర్తి, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం మాజీ ఉపాధ్యక్షుడు నత్తి మల్లేశ్ ముదిరాజ్, వీఎస్టీ పరిశ్రమ మేనేజర్ కిషోర్‌కుమార్, కంపెనీ అసిస్టెంట్ సెక్యూరిటీ అధికారి గోపికృష్ణ, మెదక్ జిల్లా చైర్మన్ లయన్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి, రాష్ట్ర సభ్యుడు సింగం శ్రీనివాస్‌రావు, కార్యదర్శి టి. సుభాష్ చంద్రబోస్, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, కోశాధికారి డీజీ శ్రీనివాసశర్మ, కమిటీ సభ్యులు దామోదర్‌రావు, యాదగిరి, మద్దెల సత్యనారాయణ, రమేశ్, కైలాసం, మనోహరాబాద్ పీహెచ్‌సీ వైద్యులు లక్ష్మి, జోత్స్న, సమత, బాలకృష్ణ, ప్రియాంక, పల్లవి, రాజేందర్‌రెడ్డి, రాధాబాయి, వీణా కుమారి, స్వర్ణలత, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో వేయాలని 26 న జంతర్ మంతర్లో భారీ ప్రదర్శన

న్యూ డిల్లీ మార్చి 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);అంబేద్కర్ ఫోటో సాధన సమితి ఆధ్వర్యం లో కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో వేయాలనే సంకల్పంతో మార్చ్ 26 ఉదయం 9 గంటలకు వందలాది కళాకారులతో దేశంలోని వందలాది కళాకారులతో భారీ ఎత్తున ఢిల్లీ జంతర్ మంతర్లో భారీ ప్రదర్శన జరుపుతున్నట్లు అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ సలహాదారులు ఆళ్ళ రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు ఢిల్లీలో జంతర్ మంతర్ లో సన్నాహక మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ధూమ్ ధాం కార్యక్రమం నిర్వహించారు.

నెమిలలో మహిళలకు పెరటి కోళ్ల పంపిణీ

నల్గొండ, మార్చి 25 యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలంలోని నెమిల గ్రామంలో జాతీయ మాంస పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి.బసవారెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు మంగళవారం ఉచితంగా పెరటి కోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ మహిళలు ఆర్థిక ప్రగతిని సాధించడానికి పెరటి కోళ్ల పెంపకం దోహదం చేస్తుందన్నారు. జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ పి.జానయ్య మాట్లాడుతూ.. గ్రామీణ మహిళలు పెరటి కోళ్లను జాగ్రత్తగా పెంచుకుని ఆర్థికంగా ఎదుగాలని కోరారు. 63 మంది మహిళలకు ఒక్కొక్కరికి 20 కోళ్లతో పాటు 20 కిలోల దాణ, నీటి తొట్టెలు, దాణ తొట్టెలు ఉచితంగా అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిల్పేరు బాలరాజు, డైరెక్టర్, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ, స్థానిక మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎం.చంద్రారెడ్డి, డాక్టర్ పి.భాస్కర్, పశు వైద్య సహాయకుడు జి.అశోక్, టి.శ్రీకాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ లోజరిగిన లిక్కర్ కుంభకోణంపై బయటపడ్డ సంచలన విషయాలు

న్యూ డిల్లీ మార్చి 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఆంధ్రప్రదేశ్ లో జరిగిన లిక్కర్ కుంభకోణంపై సంచలన విషయాలు బయటపడ్డాయి. లోక్‌సభలో తెలుగుదేశం పార్టీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సంచలన విషయాలను బయటపెట్టారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి బంధువు సునీల్‌రెడ్డి ద్వారా దుబాయ్‌కు రూ.2 వేల కోట్లు తరలించారని ఆయన తెలిపారు. ఒక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ పేరుతో సునీల్‌రెడ్డి ద్వారా రూ.2 వేల కోట్లు దుబాయ్‌కు మళ్లించారని తెలుగుదేశం పార్టీ ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు ఆరోపించారు.ఆదాన్, గ్రేసన్స్, లీలా, జెఆర్ అసోసియేట్స్, పి వి స్పిరిట్స్ లాంటి 26 కొత్త కంపెనీలు భారీ లాభాలు పొందాయి. జగన్ రెడ్డి హయాంలో భారీగా మద్యం స్కాం జరిగింది. వైసీపీ హయాంలో రూ.20,356 కోట్ల విలువైన మద్యం అమ్మకాలను గోప్యంగా నిర్వహించారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కన్నా.. జగన్ మద్యం కుంభకోణం అతి పెద్దది. లిక్కర్ ఉత్పత్తికి ముందే స్కాం చేసిన ఘనత జగన్‌రెడ్డిది అని అన్నారు. జగన్ తన ఆధీనంలోని సంస్థల ద్వారా మద్యం వ్యాపారాన్ని నియంత్రించి ప్రజలను మోసం చేశారు. ప్రముఖ మద్యం బ్రాండ్లను పూర్తిగా తొలగించి నాసిరకం బ్రాండ్లను ప్రవేశపెట్టారు.రాఖజ ఆగ్రో ఇండస్ట్రీస్ లాంటి డిస్టిలరీలను బలవంతంగా తీసుకుని బినామీ డిస్టిలరీలను ఏర్పాటు చేశారు. తక్కువ నాణ్యత కలిగిన మద్యాన్ని ఉత్పత్తి చేయించి రూ.వేల కోట్లు అధికార పార్టీ అనుబంధ వ్యాపారులకు వెళ్లేలా చేశారు అని టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. లోక్‌సభలో ఎంపి లావు 'లావా' పేల్చడంతో రాష్ట్రం ఒక్క సారిగా ఉలిక్కిపడ్డది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఓ 'చిన్న పెగ్గు' అయితే, జగన్ మద్యం కుంభకోణం ఓ 'ఫుల్ బాటిల్' అని సెటైర్ల వేసుకుంటున్నారు.

రఘునాథపురంలో డీపీఓ సునంద విచారణ

నల్గొండ, మార్చి 25: బృహత్ పల్లె ప్రకృతి వనంలో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులు ఎంబీ రికార్డు ప్రకారం డబ్బులు చెల్లించలేదంటూ యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం రఘునాథపురం గ్రామ మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ కుమార్ ఇటీవల కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దాంతో జిల్లా పంచాయతీ అధికారి సునంద మంగళవారం రఘునాథపురంను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ రికార్డులను, ఉపాధి హామీ పనుల్లో చెల్లించిన రికార్డులను పరిశీలించారు. నివేదికను కలెక్టర్‌కు అందించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాగవేణి, ఎంపీఓ కిషన్ పాల్గొన్నారు.

చాంపులాల్ జాతరలో దుకాణాల నిర్వహణకు వేలం

నల్గొండ, మార్చి 25: సూర్యాపేట జిల్లా చివ్వెంల మండల పరిధిలోని పులితండాలో గల శ్రీ చాంపులాల్ జాతర ఏప్రిల్ 10, 11వ తేదీల్లో జరుగనుంది. ఈ నేపథ్యంలో మంగళవారం దుకాణాల నిర్వహణ వేలానికి బహిరంగ వేలం నిర్వహించారు. రెండు రోజుల పాటు జరిగే జాతరలో కొబ్బరి కాయలు విక్రయించేందుకు జాన్‌పహాడ్‌కు చెందిన బానోత్ సురేశ్ రూ.31 వేలకు దక్కించుకున్నాడు.తలనీలాల సేకరణ హక్కును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరుకు చెందిన జగన్నాథం కాటయ్య రూ.28 వేలకు దక్కించుకున్నాడు. వరి పేలాలు (బొంగులు), మిఠాయిలు విక్రయించేందుకు సరైన ధర రాకపోవడంతో ఈ నెల 28న మరోసారి వేలం నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి స్రవంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి డాక్టర్ రాజశేఖర్ రావు, ఎంపీఓ దయాకర్, పంచాయతీ కార్యదర్శులు గ్రీష్మ, అరవింద్, విక్రమ్, సైదులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

48 గంటలు

కిన్నెర ఆర్ట్ థియేటర్స్
కిన్నెర కల్చరల్ & ఎడ్యుకేషనల్ ట్రస్ట్

సోమవారం 31, మార్చి 2025, సా॥ 5 గంటలకు
రవీంద్రభారతి, హైదరాబాద్

కిన్నెర-శ్రీ విశ్వావసు నామ ఉగాది పురస్కారాలు

ముఖ్యఅతిథి : గౌ॥ శ్రీ జిష్ణు దేవ్ వర్మ
గవర్నర్ తెలంగాణ రాష్ట్రం

అధ్యక్షులు : శ్రీ ఎల్.వి. సుబ్రహ్మణ్యం, ఐఏఎస్. (ఆ.)
పూర్వ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

గౌరవ అతిథి : శ్రీ భోగరాజు మూర్తి, మేనేజింగ్ డైరెక్టర్, 'శ్రీ' డెవలపర్స్

సా॥ 5 నుండి 6-45 గంటల వరకు : అలిమేలుమంగా చరితం కూచిపూడి నృత్య రూపకం
నృత్య దర్శకత్వం: కేంద్ర సంగీత నాటక అకాడమి పురస్కార గ్రహీత డా॥ మద్దాళి ఉషాగాయత్రి, నృత్య కిన్నెర డైరెక్టర్
నిర్వహణ: శ్రీమతి మద్దాళి సౌందర్య కౌశిక్

డా॥ ఆర్. ప్రభాకరరావు, ఐఏఎస్.(ఆ.)
అధ్యక్షులు

మద్దాళి రమురామ్
కార్యదర్శి
సెల్: 98660 57777

కిన్నెర - శ్రీ విశ్వావసు నామ ఉగాది పురస్కార గ్రహీతలు

న్యాయరంగం - జస్టిస్ ఎ. కృష్ణమోహన్, న్యాయమూర్తి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు (జస్టిస్ ఎ. గంగాధరరావు స్మారక పురస్కారం)
పాలనా రంగం - శ్రీ టి. కృష్ణప్రసాద్, ఐఏఎస్.(ఆ), ల

చట్టబద్ధ పాలన సాగించండి లేదా దిగపోండి

-అల్లూరి సీతారామరాజు పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొద్దప రాజన్న డిమాండ్

జగ్గంపేట మార్చి 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రాజ్యాంగ బద్ధంగా ఎన్నుకోబడిన పాలక ప్రభుత్వాలు చట్టబద్ధంగా పాలన వ్యవహారాలు నడిపించాలని లేదా ప్రజలు ఇచ్చిన అధికారం నుండి పాలకులు వైదొలగాలని అల్లూరి సీతరామరాజు పోరాట సమాతి రెండు తెలుగు రాష్ట్రాల వ్యవస్థాపక అధ్యక్షులు బొద్దప రాజన్న డిమాండ్ చేశారు. జగ్గంపేట, బూర్గుపుడిలో ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా 115 వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం మార్చి-8 ని ఎత్తిపట్టండని ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ(విముక్తి)) ఇచ్చిన పిలుపులో బాగంగా ఆ సంస్థ నాయకురాలు పి.సునీత అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి చిట్టిబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ హరిబాబు, ఇఫ్టూ జాతీయ కన్వీనర్ షేక్ షావలి, అల్లూరి సీతారామరాజు పోరాట సమితి నాయకులు కొట్టేటి నాగేశ్వరరావు, పెద్ది లీవ్ డ్రాజ్, కొమ్మన లక్ష్మణ్ మరియు మహిళా సంఘ కార్యకర్తలు కంటే లక్ష్మీ, కొట్టేటి లక్ష్మీ, కర్నము ఏసమ్మ, పసుపురెడ్డి సూర్యవతి, బి.వెంకట లక్ష్మీ తదితరులు పాల్గొని ప్రసంగించారు. సిపిబ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ అనుబంధ సంఘం పీఓడబ్ల్యూ(విముక్తి) ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని మార్చి-1 నుండి 31 వరకు రెండు తెలుగు రాష్ట్రాలలో జిల్లాలవారిగా జరపండని ఇచ్చిన పిలుపు ఆదివాసి ప్రజల హక్కలతో పాటు అటవీ హక్కుల సంరక్షణకు జరుపుతున్న పోరాటాల్లో అల్లూరి సీతారామరాజు పోరాట సమితి మద్దతుగా నిలబడి సంఘీభావం తెలియజేస్తుందని బి.రాజన్న ప్రకటించారు. బీహార్, ఒరిస్సా, చత్తీస్ ఘడ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలలో ఆపరేషన్ కగార్ అంతిమ యుద్ధం పేరుతో ఆదివాసి బిడ్డలను మావోయిస్టు నక్సలైట్లుగా ముద్రవేసి ఎన్కౌంటర్ల పేరుతో అంతమొందించడం కేంద్రంలో బీజేపి నరేంద్రమోదీ, అమిత్ షా ప్రభుత్వానికే చెల్లిందని ఎన్ చిట్టిబాబు మండిపడ్డారు. తరతరాలుగా వారి సంస్కృతిని, సాంప్రదాయాను కాలరాచి, లక్షలాది మంది సైనిక బలగాలచే ఈదేశ పౌరులు అయినా ఆదివాసి ప్రజల జీవించే హక్కులను కాలరాయడం అమానుషం, అప్రజాస్వామికం అని అన్నారు. ఇప్పటికైన దుర్మార్గమైన సైనిక చర్యలకు స్వస్థి పలికి, ఆపరేషన్ కగార్ పేరుతో జరుపుతున్న మారణహోమాన్ని వెంటనే సిహెచ్ హరిబాబు ఆపాలని కోరారు. స్త్రీపురుష సమానత్వం, సమాన పనికి సమాన వేతనంతో పాటు తమపై జరిగే అన్నిరకాల దోపిడీ, పీడన అణిచివేతలకు వ్యతిరేకంగా వర్గ పోరాటాలలో బాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా శ్రామిక మహిళాలోకానికి పి.సునీత పిలుపునిచ్చారు.

అమ్మాయిలకు రక్షణ కల్పించండి

-కాంగ్రెస్ పాలనలో మహిళలకు భద్రత కరవు

-ఎంఎంటీఎస్‌లో యువతిపై అత్యాచారయత్న ఘటనపై బీఆర్ఎస్ ఆగ్రహం

-గాంధీలో బాధితురాలిని పరామర్శించిన

-మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ గౌడ్



హైదరాబాద్, మార్చి 25: రాష్ట్రంలోని అమ్మాయిలు, మహిళలకు భద్రత కల్పించకుండా అందాల పోటీలు పెడుతున్నారని, కాంగ్రెస్ పాలనలో ప్రతిరోజూ ఏదో ఒక మూలన మహిళలపై దాడులు జరుగుతూనే ఉన్నాయని, ఆడవాళ్లకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంఎంటీఎస్ రైలులో అత్యాచారయత్నానికి గురై, రైలు నుంచి దూకి గాంధీలో చికిత్స పొందుతున్న బాధిత యువతిని సోమవారం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి తో కలిసి పరామర్శించారు.

మెరుగైన సేవలందించాలని గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారికి సూచించారు. అనంతరం సబితా ఇంద్రారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదు అనే విషయాన్ని ఈ సంఘటన తెలియజేసిందని వాపోయారు. ఇటీవల పోలీసు శాఖ విడుదల చేసిన వార్షిక నివేదికలో గత 15 నెలల వ్యవధిలోనే రాష్ట్రంలో 22 శాతం క్రైమ్ రేటు పెరిగినట్లు అందులో ప్రకటించారని ఆమె గుర్తుచేశారు.

రైలు, బస్సుల్లో సురక్షితంగా ప్రయాణించవచ్చనే ఆలోచన మహిళల్లో ఉంటుందని, కానీ ఇటీవల బస్సులో డ్రైవర్లు ప్రయాణికులపై దాడి చేయడం, ప్రస్తుతం రైల్లో కూడా అత్యాచారయత్న సంఘటనలు చోటు చేసుకోవడం చూస్తుంటే, రాష్ట్రంలో మహిళల భద్రతపై భయం వేస్తుందని ఆవేదన చెందారు. మహిళల కోసం కేటాయించిన రైలు భోగీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తాము రైల్వే పోలీసులను కోరుతున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

నిందితుడిని వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించి, బాధితురాలికి న్యాయం చేయాలని ఆమె తెలిపారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..తల్లిదండ్రులు తమ పిల్లల బయటకు వెళ్లి క్షేమంగా ఇంటికి తిరిగి రావాలని కోరుకుంటారని, ప్రస్తుతం క్షణక్షణం తల్లిదండ్రులు భయపడుతున్నారని వాపోయారు.

అందాల పోటీలు నిర్వహించడానికి రూ. 200 కోట్లు ఖర్చు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. వాటిని మహిళల భద్రతకు ఖర్చు పెట్టాలని డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి మాట్లాడుతూ బాధితుంాలి దవడ, కాళ్లు, చేతులకు గాయాలయ్యాయని, ఆమెకు సూపర్ స్పెషాలిటీ వైద్య చికిత్సలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విచారణ వేగవంతం చేశాం.. రైల్వే ఎస్పీ చందనాదీప్తి

నిందితుడిని పట్టుకునేందుకు విచారణ వేగవంతం చేశాం. వీలైనంత త్వరగా నిందితుడిని పట్టుకుంటాం. రైలులో ప్రయాణించే మహిళలు తమ స్మార్ట్ ఫోన్‌లో షీటీం సూచించిన పలు యాప్‌లు డౌన్లోడ్ చేసిపెట్టుకోవాలి.

ఏదైనా ప్రమాదం ఉందని గుర్తిస్తే.. దానిలో సమాచారం అందిస్తే వెంటనే ఆర్పీఎఫ్ పోలీసులు 10 నిమిషాల్లో అక్కడికి చేరుకుంటారు' రైల్వే ఎస్పీ చందనాదీప్తి తెలిపారు.

ఎంఎంటీఎస్‌లో యువతిపై లైంగికదాడి యత్నం.. పోలీసుల దర్యాప్తు ముమ్మరం

హైదరాబాద్, మార్చి 25: ఎంఎంటీఎస్ రైల్లో యువతిపై జరిగిన లైంగిక దాడి ప్రయత్నం కేసులో సికింద్రాబాద్, సైబరాబాద్, ఎస్‌వోటీ, సీసీఎస్, జీఆర్పీ పోలీసులు సంయుక్తంగా నిందితుడి కోసం ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. మొత్తం 13 బృందాలతో నిందితుడి కోసం గాలిస్తున్నారు. ఇప్పటికే పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. సుమారు 200లకు పైగా సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి గుండ్లపోచంపల్లి వరకు 14 రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలను పోలీసులు పలు బృందాలుగా ఏర్పడి జల్లెడ పడుతున్నారు.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో సిసి కెమెరాలు లేకపోవడంతో నిందితుడిని గుర్తించడంలో కొంత జాప్యం జరుగుతుంది. అల్వాల్ రైల్వే స్టేషన్ వద్ద మహిళా కోచ్‌లోకి నిందితుడు వచ్చినట్లు గుర్తింపు పోలీసులు ప్రాథమిక విచారణలో నిర్ధారించారు. ఇప్పటికే పలువురు పాత నేరస్తుల ఫొటోలు భాధిత యువతికి చూపించగా నిందితుడిని గుర్తించలేదు.

మద్యం మత్తులో చెరువులోకి దూసుకెళ్లిన బైక్

హైదరాబాద్, మార్చి 25: మద్యం మత్తులో ద్విచక్ర వాహనంపై చెరువుగట్టుపై అతివేగంగా వెళ్తున్న క్రమంలో ప్రమాదవశత్తు ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెరువులో పడగా.. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. ఈ సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం..మెదక్ జిల్లా కంతి ప్రాంతానికి చెందిన నాందేవ్(44)భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి గత కొంత కాలం కిందట నగరంలోని కొంవల్లి ఉ మామహేశ్వరనగర్ కాలనీలో ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ ఉంటున్నాడు.

ఇటీవల తన మేనల్లుడు బాలాజీ(42) చూసేందుకు రావడంతో తనతో కలిసి ఆదివారం రాత్రి ద్విచక్ర వాహనంపై దగ్గరలో ఉన్న వైన్స్‌షాపు వద్ద మద్యం సేవించడానికి వెళ్లారు. అయితే తిరిగి కొంపల్లి ఫాక్స్ సాగర్ చెరువు కట్టపై వస్తుండగా.. చీకటిగా ఉండటంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెరువులో పడింది. సోమవారం ఉదయం పేట్‌బషీరాబాద్ పోలీసులకు 100 ద్వారా వచ్చిన సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి చూడగా.. చెరువులో రెండు శవాలు తేలుతూ కనిపించాయి. స్థానికుల సహకారంతో పోలీసులు శవాలను బయటకు తీసి గాంధీ ఆసుపత్రికి తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భీంరావ్‌పల్లిని చేగుంట.. వల్భాపూర్‌ను నార్సింగి మండలంలో కలపండి: అసెంబ్లీలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

మెదక్, మార్చి 25:నార్సింగి మండలంలో ఉన్న భీంరావ్‌పల్లిని చేగుంట మండలంలో,చేగుంట మండలంలో ఉన్న వల్భాపూర్‌ను నార్సింగి మండలంలో కలుపాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఇవాళ అసెంబ్లీలో ప్రస్తావించారు. గతంలో ఉమ్మడి చేగుంట మండలంలో నార్సింగి గ్రామ పంచాయతీకి వల్భాపూర్ గ్రామం ఆమ్లెట్‌గా ఉండేది.

నార్సింగిలో కలుసుకోని ఉన్న వల్భాపూర్ ప్రస్తుతం గ్రామ పంచాయతీగా ఏర్పడింది. మండలాల పునర్విభజనలో భాగంగా నార్సింగి ప్రత్యేక మండలం ఏర్పాటు అయినప్పటికీ 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న చేగుంట మండలంలో ఉంది. చేగుంటకు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న భీంరాపల్లి గ్రామం నార్సింగి మండలంలో కోనసాగడంతో ప్రజలకు,పాలనకు ఎన్నో రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఇట్టి విషయమై పలుమార్లు ఇరు గ్రామాల ప్రజలు మార్పు చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతి సమర్పించారు. టెక్నికల్ సమస్యల వల్ల మారడంలేదని రెండు గ్రామాల ప్రజలు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను అసెంబ్లీలో ప్రస్తావించి సమస్యను పరిష్కరించే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరడంతో భీంరావ్‌పల్లి,వల్భాపూర్ గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బోనకల్లులో పేద ముస్లింలకు రంజాన్ తోఫాల పంపిణీ

ఖమ్మం, మార్చి 25: ఖమ్మం జిల్లా బోనకల్లు మండల కేంద్రంలోని కొత్త మసీదులో ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో 400 మంది పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ సందర్భంగా మంగళవారం తోఫా (పండుగ సామాగ్రి) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు మౌలానా షేక్ ముజాహిద్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ముస్లింల సంక్షేమం పట్ల, అభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి సారించి బడ్జెట్ కేటాయించాలని కోరారు. ముస్లింలకు రాజీవ్ వికాస్ రుణాల్లో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ముస్లింలకు రిజర్వేషన్ 4 శాతం నుండి 12 శాతానికి పెంచాలని, ముస్లింలకు సబ్ ప్లాన్ ప్రకటించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.మండల అధ్యక్షుడు షేక్ మహబూబ్ పాషా మాట్లాడుతూ.. మండల కేంద్రం నందు రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి అన్ని గ్రామాల ముస్లిం సోదరులు హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం గౌరవ సభ్యుడు జానీ పాషా, సెంట్రల్ కమిటీ సభ్యులు జానీమియా, మండల ప్రధాన కార్యదర్శి చాంద్ పాషా, ఉపాధ్యక్షుడు షాజహాన్, బోనకల్ మజీద్ కమిటీ అధ్యక్షుడు మీరా సాహెబ్, కమిటీ సభ్యులు రఫీ, దస్తగిరి, బాబు, రంజాన్, షరీఫ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు: ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

హైదరాబాద్, మార్చి 25:అంబర్‌పేట నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా పాదయాత్రలు చేపడుతూ స్థానిక సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ (ఐజీఆర్పీవటీబీ ఎవనినజీబివబప్ప) తెలిపారు. మంగళవారం అంబర్‌పేట డివిజన్ ప్రేమ్‌నగర్‌లో పలు శాఖల అధికారులతో కలసి ఆయన క్షేత్ర స్థాయిలో పాదయాత్ర నిర్వహించారు. స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. కొత్తగా వీధిదీపాల ఏర్పాటు, మంచినీటి సరఫరాలో సమస్యలతో పాటు డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

దీంతోపాటు ప్రేమ్‌నగర్‌లోని శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ గుడి విస్తరణ కోసం స్థలం సేకరించామని అభివృద్ధి కోసం సహకరించాల్సిందిగా గుడి ప్రతినిధులు కోరగా.. గుడి పరిసరాలను పరిశీలించిన ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి సీఎం కేసీఆర్ దేవాలయాల అభివృద్ధికి పెద్దపీటవేసి ఆలయాలకు నిధులు కేటాయించి పునరుద్ధరణ కార్యక్రమాలను చేపట్టి ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రాలను, పర్యాటక ప్రదేశాలు అభివృద్ధిచేశారని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు మైలారం రాజు, భాస్కర్ గౌడ్, ఈశ్వర్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు రామారావుయాదవ్, లింగారావు, పంజరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కిరణ్ రిజిజుపై సభా హక్కుల తీర్మానానికి లోక్‌సభలోమాణిక్కమ్ టాగూర్ నోటీస్

న్యూ ఢిల్లీ మార్చి 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కర్నాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు 'తప్పుడు ప్రకటనలు' ఆపాదిస్తూ సభను 'తప్పుదోవ పట్టించినందుకు' పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజుపై సభా హక్కుల తీర్మానానికి లోక్‌సభలోని కాంగ్రెస్ విప్ మాణిక్కమ్ టాగూర్ మంగళవారం ఒక నోటీస్ ఇచ్చారు. లోక్‌సభలో కార్యక్రమాలు, ప్రవర్తన నిబంధనావళి పరంగా రిజిజు సోమవారం (24న) సభను 'కావాలనే తప్పుదోవ పట్టించారు' అని కాంగ్రెస్ ఎంపి టాగూర్ లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లాకు అందజేసిన తన నోటీసులో ఆరోపించారు. 'సోమవారం సభ సమావేశమైన కొద్ది సేపటికే మధ్యాహ్నం దాదాపు 12 గంటలకు కిరణ్ రిజిజు కర్నాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు తప్పుడు ప్రకటనలను ఆపాదించారు. శివకుమార్ ఆతరువాత ఆ ప్రకటనలను అబద్ధాలని, పరువునష్టం కలిగించేవని ఖండించారు' అని టాగూర్ పేర్కొన్నారు. తదనుగుణంగా రిజిజు వ్యాఖ్యలు సభా హక్కులకు భంగం కలిగిస్తున్నాయని, సభను ధిక్కరిస్తున్నాయని, సభలో అబద్ధపు, తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేయడం సభా హక్కులకు భంగకరం, ధిక్కరణ కిందకు వస్తున్నాయని టాగూర్ అన్నారు.'ఈ దృష్టా ఈ వ్యవహారంలో కిరణ్ రిజిజుపై సభా హక్కుల ఉల్లంఘన ప్రక్రియ ప్రారంభించాలని విజ్ఞప్తి చేస్తున్నాను' అని టాగూర్ తెలిపారు. రాజ్యాంగ పదవిని నిర్వహిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఒకరు ముస్లింలకు రిజర్వేషన్ కల్పన నిమిత్తం రాజ్యాంగాన్ని తమ పార్టీ సవరిస్తుందని ప్రకటించినట్లు రిజిజు సోమవారం సభలో చెప్పారు. మంత్రి ఆ నాయకుని పేరు ప్రస్తావించకపోయినప్పటికీ ఆయన శివకుమార్‌ను ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేశారు. 'ఆ ప్రకటనను తేలికగా తీసుకోజాలం' అని మంత్రి చెప్పారు. ఆ వ్యాఖ్యలు ఎవరో సాధారణ పార్టీ కార్యకర్త నుంచి కాకుండా రాజ్యాంగ పదవిని నిర్వర్తిస్తున్న నేత నుంచి వచ్చాయని రిజిజు తెలిపారు. శివకుమార్ చేసినట్లుగా పేర్కొంటున్న ప్రకటనలపై ఎగువ సభను 'తప్పుదోవ పట్టించినందుకు' రాజ్యసభలో సభా నాయకుడు జెపి నడ్డా, పార్లమంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజులపై సభలోని కాంగ్రె చీఫ్ విప్ జైరామ్ రమేష్ కూడా సోమవారం సభా హక్కుల ఉల్లంఘన తీర్మానాన్ని ప్రవేశపెట్టిన విషయం విదితమే.

అన్ని రూట్లలో ఆర్టీసీ బస్సులను నడుపుతాం : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 25: మల్కాజిగిరి నియోజకవర్గంలోని అన్ని రూట్లలో ఆర్టీస్ బస్‌లను నడపడానికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మంగళవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఆర్టీసీ అధికారులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. అన్ని రూట్లలో ఆర్టీసీ బస్సులను నడవకపోవడంతో పేదలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇదే విషయాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలసి బస్ సౌకర్యంతో పాటు బస్ షెల్టర్‌లను ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశామని తెలిపారు. మంత్రి ఆదేశాలతో ఆర్టీసీ అధికారులతో సమావేశం నిర్వహించి అన్ని రూట్లలో బస్సులను నడపాపడంతో పాటు బస్ షెల్టర్‌లను నిర్మించాలని ఆదేశించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజినల్ మేనేజర్ పవిత్ర, కుషాయిగూడ డిపో మేనేజర్ మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి అవకాశాలపై విద్యార్థులకు అవగాహన



నల్లగొండ ,మార్చి 25 : విద్యార్థులు తాము చదివే కోర్సుల్లోని సబ్జెక్టులపై నైపుణ్యాలు సాధించాలని, ఆ దిశగా జీవితంలో స్థిరపడేందుకు ప్రణాళికలు వేసుకుని ముందుకు సాగితే స్వయం ఉపాధి రంగంలో రాణించవచ్చని ఎంఎస్ఎంఈ సంస్థ బాధ్యులు, అధ్యాపకులు జె.కోటేశ్వరరావు అన్నారు. నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో వాలంటీర్లకు, యూనివర్సిటీలో చదివే విద్యార్థులకు మంగళవారం స్వయం ఉపాధి పథకాలు, అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు, విద్యార్థులకు అందిస్తున్న అవకాశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆత్మ నిర్భరభారత్ వికాసిత్ భారత్ లాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఏ విధంగా ఉపయోగపడతాయో వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించే అవకాశాలను సైతం వివరించారు.

వర్సిటీ కో ఆర్డినేటర్ పసుపుల మద్దిలేటి మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతో పాటు సమాజ సేవ చేసేందుకు చక్కటి వేదిక ఎన్ఎస్ఎస్ అన్నారు. అయితే ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో రాణించేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. దానిలో భాగంగానే పలు స్వయం ఉపాధి కోర్సులపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

అనంతరం కోటేశ్వరరావును ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ అరుణప్రియ, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రేమ్ సాగర్, ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆనంద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వరిలో తెల్ల కంకి నివారణకు ఇలా చేయండి : వ్యవసాయ అధికారి శ్వేతాకుమారి

మెదక్, మార్చి 25: వరిలో తెల్ల కంకి నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని కౌడిపల్లి ఏడిఏ పుణ్యవతి, మండల వ్యవసాయ అధికారి శ్వేతాకుమారి అన్నారు. క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా వారు ఇవాళ కొల్చారం మండల పరిధిలోని పరిగుంతం గ్రామంలో పర్యటించి వరి పంటను పరిశీలించారు. వరి కంకి బయల్పడుతున్న దశలో వరిలో తెల్ల కంకులు రావడాన్ని గమనించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వరిలో మొగి పురుగు రావడం మూలంగా ఈ విధంగా తెల్ల కంకులు వస్తాయన్నారు. దీని నివారణకు వరి చిరు పొట్ట దశలో ఉన్నప్పుడు ఎకరాకు 60 గ్రాముల చొప్పున క్లోరంత్రానిప్రోల్ రసాయనాన్ని పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు, రైతులు ఉన్నారు.

బి ఆర్ ఎస్ కు ప్రజలు బీఆర్ఎస్ ఇచ్చిన ఇంకా వాళ్ళ బుద్ధి మారడం లేదు..

-ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆ పార్టీ భయపడుతుంది.. జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీ అడ్రస్ ఏ లేదు..

-బండి సంజయ్ చేసిన అభివృద్ధి పనులతోనే రెండోసారి ఎంపీగా గెలుపొంది కేంద్ర మంత్రి అయ్యారు.

-బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్

కరీంనగర్, మార్చి 25: (నేటినిజం ప్రతినిధి) బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు వి ఆర్ ఎస్ ఇచ్చి గద్దె దించిన ఇంకా ఆ పార్టీ నేతలకు బుద్ధి రావడం లేదని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాన్ విమర్శించారు. మంగళవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ కరీంనగర్లో నిర్వహించిన సన్నాహక సమావేశం లో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బిజెపి పై, కేంద్ర మంత్రి బండి సంజయ్, అయోధ్య రామ మందిర అక్షింతలపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ ప్రతి సారి హిందువుల మనోబాలు దెబ్బతినేలా వాక్యలు చేయడం బాధాకరమన్నారు.కేటీఆర్ అయోధ్య నుండి వచ్చినవి అక్షింతలు కావు., రేషన్ బియ్యం తెచ్చి అక్షింతల పేరుతో పంచి ప్రజలను మోసం చేశారని వాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒక వర్గం ఓట్ల కోసం, మద్దతు కోసం యావత్తు హిందు సమాజాన్ని కించ పరిచేలా కేటీఆర్ వ్యాఖ్యలు చేయడం శోచనీయమన్నారు. కేటీఆర్ మీ వ్యాఖ్యలను హిందూ సమాజం గమనిస్తుందని హిందువుల మనోబాలను కించ పరుస్తే మీ పార్టీకి పుట్టగతులు ఉండవని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఎన్నికల్లో తగిన రీతిలో ప్రజలు బుద్ధి చెప్పినప్పటికీ బిఆర్ఎస్ నాయకుల తీరు మారడం లేదన్నారు. జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీ అడ్రస్ లేకపోకుండా పోయిందని , అలాంటి పార్టీ నేతలు బిజెపిపై, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై అనవసర వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన అభివృద్ధి గురించి టిఆర్ఎస్ నేతలకు తెలియకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. కరీంనగర్ జిల్లాలో బండి సంజయ్ కుమార్ నాయకత్వం లో చాలా అభివృద్ధి పనులు దిగ్విజయంగా కొనసాగుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో కరీంనగర్ అభివృద్ధి కోసం నిధులు తెచ్చిన ఘనత బండి సంజయ్ కుమార్ కె దక్కుతుందన్నారు. పెద్ద ఎత్తున స్మార్ట్ సిటీ నిధులు వందల కోట్లు తెచ్చి కరీంనగర్ నగరాన్ని పూర్తిగా అభివృద్ధి చేసిన ఘనత బండి సంజయ్ కుమార్ కె దక్కుతుందన్నారు. నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న మంచి నీటి సమస్యలు, రైల్వే ఓవర్ బ్రిడ్జ్ సమస్యలు, నేషనల్ హైవేలు, గ్రామాల్లో అంతర్గత రహదారులు, ఇలా అనేక సమస్యలకు పరిష్కారం చూపిన నాయకులు బండి సంజయ్ అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కరీంనగర్ కు చేసిన అభివృద్ధిపై ఆత్మ విమర్శన చేసుకోవాలన్నారు. కరీంనగర్ నగరానికి కేబుల్ బ్రిజ్జ్ అని తెచ్చి., వేసిన రోడ్లు లేచి పోయి బిగించిన లైట్లు రాకుండ కళావిహీనంగా తయారు చేశారన్నారు.మానేరు రివర్ ఫ్రంట్ అతి గతి లేకుండా పోయిందని విమర్శించారు. బిఆర్ఎస్ వందల కోట్ల రూపాయలతో, కాంట్రాక్టర్లతో కుమ్మక్కై చేపట్టిన నాసిరకం పనులు సజీవ సాక్ష్యాలుగా కనిపిస్తున్నాయన్నారు. ఇది మీ బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి అనే విషయం గుర్తుంచుకోవాలన్నారు.బండి సంజయ్ హయాంలో నగరంలో జరిగిన రోడ్లు, లైట్లు, పార్కులు, త్రాగు నీరు, లాంటి అభివృద్ధి పనులు ప్రజలకు కనిపిస్తున్నాయన్నారు. ప్రజలకు అంతా తెలుసు ఎవరు ఏం చేస్తున్నారో అన్ని విషయాలు గమనించే బండి సంజయ్ కుమార్ ను పార్లమెంటు ఎన్నికల్లో రెండోసారి భారీ మెజారిటీతో గెలిపించారన్నారు. ఆ గెలుపే ఆయన చేసిన అభివృద్ధి కి నిదర్శనమన్నారు.ఇవన్ని తెలిసి మోడి నాయకత్వం, భారతీయ జనతా పార్టీ ని కేటీఆర్ , బిఆర్ఎస్ నేతలు విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. భారతీయ జనతా పార్టీ ని, నాయకులను చులకన చేసి మాట్లాడం మానుకోవాలని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. భారతీయ జనతా పార్టీ నాయకత్వాన్ని విమర్శిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని, ప్రజలంతా ఒక్కటయ్యే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు..

వరకట్నం కేసు.. పోలీస్ స్టేషన్‌లోనే భర్తపై దాడి చేసిన బాక్సర్..!

న్యూఢిల్లీ, మార్చి 25: విడాకులకు దరఖాస్తు చేసిన భారత బాక్సర్ స్వీటీ బూరా.. భర్త దీపక్ హుడాపై విరుచుకుపడింది. ఇప్పటికే అతడిపై వరకట్నం కేసు పెట్టిన స్వీటీ ఈసారి ఏకంగా పోలీస్ స్టేషన్‌లో అందరూ చూస్తుండగానే హుడా చొక్కా పట్టుకొని దాడి చేసింది. ఊహించని సంఘటనతో షాక్ తిన్న దీపక్.. అతడి కుటుంబసభ్యులు ఆమెను నిలువరించే ప్రయత్నం చేశారు. కానీ, కోపంతో ఊగిపోయిన బాక్సర్ ప్రస్తుతం ఆ వీడియో నెట్టింట వైరలవుతోంది. అసలేం జరిగిందంటే..

ట్స్ అయిన హుడా, బాక్సర్ స్వీటీ బూరాలు 2022లో పెళ్లి చేసుకున్నారు. అర్జున అవార్డు గ్రహీతలైన వీళ్లు కొన్నాళ్లు సంతోషంగానే ఉన్నారు. అయితే.. గత కొన్ని రోజులుగా వీళ్ల కాపురంలో కలహాలు మొదలయ్యాయి. హుడాకు డబ్బు పిచ్చి పట్టడమే అందుకు కారణం అంటున్న స్వీటీ ఈమధ్యే విడాకులకు అప్లై చేసింది. అంతేకాదు లగ్జరీ కారు కొనిచ్చినా కూడా తన భర్త అదనపు వరకట్నం డిమాండ్ చేస్తున్నాడని ఆమె ఫిబ్రవరిలో హిసార్‌లోని పోలీసులను ఆశ్రయించింది.

హిసార్‌లోని పోలీస్ స్టేషన్‌లో ఫిబ్రవరి 25న అతడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ క్రమంలోనే ఇరువర్గాలను మంగళవారం స్టేషన్‌కు పిలిపించారు పోలీసులు. అందరూ ఒక గదిలో కూర్చొని మాట్లాడుతుండగా.. స్వీటీ కోపంతో ఊగిపోయింది. భర్త కాలర్ పట్టుకొని దాడి చేసింది. ఊహించని పరిణామంతో షాక్ తిన్న ఇద్దరి కుటుంబ సభ్యులు.. బాక్సర్‌ను వారించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన స్వీటీ.. హుడాపై కేసు పెట్టి నెల రోజులు అవుతున్నా ఎస్పీ, పోలీసులు అతడిపై ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదని ఆరోపించింది.

'నా భర్తపై వరకట్నం, వేధింపుల కేసు పెట్టాను. కానీ, పోలీసులు మాత్రం అతడిని ఇంకా అరెస్ట్ చేయలేదు. అతడిపై ఎలాంటి చర్యలు కూడా తీసుకోవడం లేదు. అతడు ఎంచక్కా బయట తిరుగుతున్నాడు. తనకు విడాకులు మాత్రమే కావాలని కోరుతున్నా. హుడా నుంచి భరణం ఆశించేందుకు నేనేమీ బికారిని కాదు' అని స్వీటీ చెప్పగా.. ఎస్పీ సావన్ మాత్రం కేసును దర్యాప్తు చేస్తున్నామని, సరైన ఆధారాలు లేకుండా ఎవరిని అరెస్ట్ చేయబోమని తేల్చి చెప్పడం గమనార్హం.

విగ్రహాల ఆవిష్కరణ కు చర్యలు తీసుకోవాలి

కరీంనగర్, మార్చి 25: (నేటినిజం ప్రతినిధి) జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రం ఆర్ టి సి బస్టాండ్ ముందర విగ్రహాల ముసుగుల తొలగింపు విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ జేఏసి సభ్యులు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ను మంగళవారం హైదరాబాద్ లో ఆయన నివానం లో కలిసారు.మండల కేంద్రంలో నెలకొల్పిన విగ్రహాలపై ఉన్నటువంటి ముసుగులు తొలగించాలని డిమాండ్ చేస్తూ పొలిటికల్ జేఏసి సభ్యులు రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ద్వారా మంత్రి ని కలిసి వినతి చేసారు.మహనీయుల విగ్రహాల ఏర్పాటుతో ఆర్టిసి ప్రాంగణం సుందరంగా ఉంటుందని, ఆ దిశలో ఆలోచించాలని జేఏసి సభ్యులు పొన్నం ను కోరారు.అనంతరం అసెంబ్లీ కి వెళ్లిన జే ఏ సి సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సమస్యకు వెంటనే పరిష్కారం చూపించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కేంద్ర మంత్రి బండి సంజయ్,ఆర్టిసి ఎండి సజ్జనార్ లకు లెటర్ రాసినట్లు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు.కొంకటి లక్ష్మీనారాయణ,సుగుర్తి జగదీశ్వరాచారి,దుండ్ర రాజయ్య,మాతంగి శంకర్, వంతడుపుల సంపత్, మాజీ సర్పంచ్ మేడి అంజయ్య, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ జిల్లా మాజీ సభ్యులు ఎలుక ఆంజనేయులు, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు కనకం రాములు, సముద్రాల లక్ష్మణ్ లు హైదరాబాద్ వెళ్లిన వారిలో ఉన్నారు.

16 వ రోజుకు చేరిన నిరాహార దీక్షలు...

తిమ్మాపూర్ మండల కేంద్రం ఆర్ టి సి బస్టాండ్ ముందర గత రెండేళ్ల క్రితం నెలకొల్పిన మహనీయుల విగ్రహాల ముసుగులు తొలగించాలని డిమాండ్ చేస్తూ కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 16 వ రోజుకు చేరుకున్నాయి. రాజీవ్ రహదారి పక్కన ఏర్పాటు చేసిన అంబేద్కర్, జగ్జీవన్ రాం విగ్రహాల ముసుగులను తొలగించేందుకు భాధ్యత కలిగిన నాయకులు ప్రయత్నం చేయాలని కోరారు.కోయడ మురళి, మాతంగి భూమయ్య, దప్పు తిరుపతి, సముద్రాల మల్లేశం, బొర్ర శంకర్, బొర్ర వేణు, అజయ్ తదితరులు దీక్షల్లో పాల్గొన్నారు.

ముస్లింల ఉపవాస దీక్షలు ఫలించాలి : మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేటమార్చి 25 : పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు చేసే కఠిన ఉపవాసాలు ఫలించాలని, ఆ అల్లా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వం ఆధ్వర్యంలో ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులచే ఉపవాస దీక్షను విరమింపజేసి మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో కేసీఆర్ ముందడుగు వేసి అన్ని పండుగలను గౌరవించాడన్నారు.

తెలంగాణలో గంగ జమున తహజీబ్ లా ఒకరి పండుగలను ఒకరు గౌరవించే విధానం రావాలని అది ప్రభుత్వంతోనే మొదలు కావాలని భావించారన్నారు. అందులో భాగంగానే దసరాకు బతుకమ్మ చీరలు, క్రిస్మస్ కు తోఫాలు, ముస్లింలకు ఇఫ్తార్ విందులతో పాటు తోఫాలను అందజేసి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అద్భుతమైన సాంప్రదాయానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం దీన్ని కొనసాగిస్తూ ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకోవాలని కోరుతూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

వెలగని స్ట్రీట్ లైట్లు.. అంధకారంలో గాంధీనగర్ డివిజన్

హైదరాబాద్, మార్చి 25: హైదరాబాద్ గాంధీనగర్ డివిజన్‌లో గత 15 రోజులుగా స్ట్రీట్ లైట్లు వెలగడం లేదు.

విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో జవహర్‌నగర్ గీతాంజలి హైస్కూల్ లైన్ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై సంబంధిత అధికారులకు చాలాసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రాత్రిపూట వీధి దీపాలు లేకపోవడంతో మహిళలు బయటకు వెళ్లాలంటే తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని స్థానికులు తెలిపారు. వాహనదారులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. చీకటి కారణంగా పలు యాక్సిడెంట్లు కూడా జరుగుతున్నాయని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని.. మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. గత ప్రభుత్వంలో ఫిర్యాదు ఇచ్చిన ఒకటి రెండు రోజుల్లోనే మరమ్మతులు జరిగేవని స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఎస్టీ ప్రేమ్ తెలిపారు. కానీ ఇప్పుడు మాత్రం అలాంటి పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సదరు అధికారులను నిలదీయగా.. మరమ్మతులకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉండటం వల్లే ఈ పనులు చేయలేకపోతున్నామని వివరిస్తున్నారని చెప్పారు.

ఎంజీయూ సాఫ్ట్ బాల్ జట్టు ఎంపిక

నల్గొండ మార్చి 25 : నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ ఆధ్వర్యంలో మంగళవారం యూనివర్సిటీ సాఫ్ట్ బాల్ జట్టును ఎంపిక చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న డిగ్రీ, పీజీ కళాశాల నుంచి విద్యార్థులు హాజరై పోటీల్లో ప్రతిభ చూపారు. ఉత్తమ ప్రతిభ చూపిన 16 మంది విద్యార్థులను యూనివర్సిటీ జట్టుకు ఎంపిక చేసినట్లు వర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి డాక్టర్ హరీశ్‌కుమార్ తెలిపారు.

అనంతరం విద్యార్థులను యూనివర్సిటీ ఖేలో ఇండియా ప్రాజెక్ట్ ప్రొఫెసర్ సోమలింగంతో కలిసి అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఎంజీయూ స్పోర్ట్స్ బోర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ వై.శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఆర్.మురళి, స్పోర్ట్స్ బోర్డ్ కో ఆర్డినేటర్ డాక్టర్ చింత శ్యామ్‌సుందర్, కోచ్లు నాగిరెడ్డి, పృథ్వీరాజ్, అజయ్ పాల్గొన్నారు.

న్యాయవాది ఇజ్రాయిల్ హత్యకు నిరసనగా విధులు బహిష్కరించి న్యాయవాదులు

కరీంనగర్, మార్చి 25: (నేటినిజం ప్రతినిధి) రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాది ఇజ్రాయిల్ హత్యను నిరసిస్తూ కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి కోర్టు ముందు నిరసన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్న ఇజ్రాయిల్ అనే న్యాయవాది పై దస్తగిరి అనే నిందితుడు తన పై కేసు పెట్టించాడని కక్షపెంచుకొని కత్తితో దాడి చేసి హత్య చేసినందుకు న్యాయవాది హత్య నిరసిస్తూ కరీంనగర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పీవీ రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదుల పై దాడులు తరచూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని, న్యాయం చేస్తున్న న్యాయవాదులకే రక్ష లేకుండా పోయిందని, వెంటనే ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టం తెచ్చే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రఘువీర్, కటకం రాజేందర్, బెజ్జంకి శ్రీకాంత్, సీనియర్ న్యాయవాదులు కొరివి వేణుగోపాల్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

66 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం : డీఎస్పీ రాజశేఖర్‌రాజు

హైదరాబాద్, మార్చి 25:ప్రభుత్వం పేదల కోసం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ రాజశేఖర్‌రాజు తెలిపారు. మంగళవారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య ఈ నెల 21న కొత్తగూడెం గ్రామ పరిధిలో పెట్రోలింగ్ చేస్తుండగా గ్రామ శివారులో రోడ్డు పక్కన లారీ, బొలోరో వాహనాలను ఆపుకుని అనుమానస్పదంగా ఉండగా వాటిని తనిఖీ చేయగా 66 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు.

పోలీసులను చూసి బియ్యం అక్రమ రవాణా చేస్తున్న వారు పారిపోగా లారీ డ్రైవర్ అమ్మోరును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. అరెస్ట్ చేసిన నిందితుడిని విచారించగా నర్సింహారావు, నరేందర్, చంద్రశేఖర్, అప్పారావు ప్రమేయం ఉందని తెలిపాడు.

అదేవిధంగా నాగార్జునసాగర్ సమీపంలో బార్డర్ చెక్‌పోస్టు వద్ద పోలీసులు తనిఖీలు చేస్తుండగా బొలోరో వాహనంలో 20 బస్తాల రేషన్ బియ్యంతో ఆంధ్రాకు వెళ్లే సమయంలో పోలీసులు తనిఖీలు చేయగా అక్రమ రవాణా చేస్తున్న నెమలి నాగిరెడ్డిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. 8 క్వింటాళ్ల (20బస్తాల) రేషన్ బియ్యం, బొలోరో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రెండు కేసుల్లో నిందితులు నాగిరెడ్డి, చంద్రశేఖర్, మధులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కాగా ఈ రేషన్ బియ్యాన్ని కాకినాడ పోర్టుకు తరలిస్తుండగా నిందితులు వెల్లడించారని, దీనికి సంబంధించి మరింత లోతుగా విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో రూరల్ సీఐ పీఎన్‌డీ.ప్రసాద్, సాగర్ సీఐ బీసన్న, ఎస్ఐలు లక్ష్మయ్య, సంపత్ పాల్గొన్నారు.

'నిరుద్యోగ యువతీ యువకులు ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలి'

సంగారెడ్డి, మార్చి 25: మార్చి 25: జిల్లాలో నివసిస్తున్న ఆర్థికంగా వెనుకబడిన తరగతులు (ఈబీసీ), ఆర్థిక బలహీన వర్గాల (ఈడబ్ల్యూఎస్)కు చెందిన నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి కోసం తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అందిస్తున్నదని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఎ జగదీశ్ ఇవాళ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన అర్హులైన వ్యక్తులు ఆర్థిక సహాయం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు ష్టబిబిజూ://బిణనీఎఎఎబ.ఇణణ.ణనీల.తిని వెబ్‌సైట్‌కు లాగిన్ అయి ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఏఐసీ మహీంద్రాలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహణ

హైదరాబాద్, మార్చి 25: విద్యార్థులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో మహీంద్రా యూనివర్సిటీకి చెందిన ఏఐసీ మహీంద్రా, ఆల్-ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ), మినిస్టరీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్నోవేషన్ సెల్ (ఎంఐసీ) సహకారంతో ఈనెల మార్చి 18 నుంచి 22వ తేదీ వరకు ఎంటర్ప్రెన్యూర్షిప్, ఇన్నోవేషన్ పై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్డీపీ)ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి వివిధ ఉన్నత విద్యా సంస్థలకు చెందిన 50 మంది అధ్యాపకులు, ఇన్క్యుబేషన్ నిపుణులు హాజరయ్యారు. విద్యార్థుల ప్రాజెక్టులు, స్టార్టప్‌లకు ప్రోత్సహించడం, అవసరమైన పరిజ్ఞానాన్ని, నైపుణ్యాలను కల్పించడం ఈ ప్రోగ్రామ్ లక్ష్యం. ఈ సందర్భంగా ఏఐసీ మహీంద్రా సీఈఓ ఇస్మాయిల్ అక్బానీ మాట్లాడుతూ అధ్యాపకులలో వ్యాపారతత్వాన్ని పెంపొందించడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం కీలకమన్నారు. ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల ఆధ్వర్యంలో సాగే ఆవిష్కరణలు, స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడానికి అవసరమైన సాధనాలు, దృష్టికోణాలను అధ్యాపకులకు అందించడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఈ సెషన్లు ప్రఖ్యాత అధ్యాపకులు, పరిశ్రమ నిపుణులు నిర్వహించారు. ముఖ్యంగా యోగేశ్ బ్రహ్మాంకర్ (ఇన్నోవేషన్ డైరెక్టర్, ఎంఐసీ), ప్రొఫెసర్ ప్రసాద్ తీగలపల్లి (ప్రొఫెసర్, స్టూడెంట్ స్టార్టప్‌లు, ఐఐఎం ముంబై), యాసీన్ షరీఫ్ (ఎన్ఎస్ఆర్సీఈఎల్, ఐఐఎం, బెంగళ) ఉన్నారు. ఈ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ద్వారా అధ్యాపకులు ఆవిష్కరణలు, వ్యాపారతత్వాన్ని తమ బోధనా విధానాలు, విద్యా సంస్థల వ్యవస్థలలో కార్యాచరణ వ్యూహాలను అభివృద్ధి చేసుకున్నారు. ఈ కార్యక్రమం అకాడెమిక్ ఎకోసిస్టమ్‌ను శక్తివంతం చేయడంలో ఏఐసీ మహీంద్రా, మహీంద్రా యూనివర్సిటీ దృఢ సంకల్పాన్ని ప్రదర్శించింది. అధ్యాపకులను సరైన సాధనాలు, వ్యాపారతత్వ దృష్టికోణాలతో శక్తివంతంగా తీర్చిదిద్దడం ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు నేతృత్వంలో జరిగే ఆవిష్కరణలు, స్టార్టప్‌ల అభివృద్ధికి దీర్ఘకాలిక ప్రభావం చూపాలని ఈ కార్యక్రమం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ భీమా రెడ్డి (మేనేజర్, ఎస్సీఆర్ఓ, ఏఐసీటీఈ, ఎంఓఈ ఇన్నోవేషన్ సెల్), డాక్టర్ అనాది పాండే (డీన్, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్), డాక్టర్ రాజ్‌కుమార్ ఫటాటే (హెడ్, సెంటర్ ఆఫ్ ఎంటర్ప్రెన్యూర్‌షిప్ అండ్ ఇన్నోవేషన్), డాక్టర్ బీకే చక్రవర్తి (డీన్, స్కూల్ ఆఫ్ డిజైన్ ఇన్నోవేషన్), శ్రీపర్ణ చౌదరి (ఇంక్యుబేషన్ మేనేజర్, కో-ఆర్డినేటర్) పాల్గొన్నారు.

తాగొచ్చిన భర్తను భార్య నిలదీయడంతో ఇంట్లో నుంచి పారిపోయిన భర్త

హైదరాబాద్, మార్చి 25: మళ్లీ తాగొచ్చావా! అని భార్య, కూతురు నిలదీయడమే తప్పైపోయింది. రోజంతా కష్టపడి వచ్చిన నన్నే నిలదీస్తారా? అని ఆ భర్త ఆవేశానికి పోయాడు. కుటుంబసభ్యుల మీదకు అరిచి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. గొడవ తర్వాత రాత్రిపూట అలా కోపంతో ఇంట్లో నుంచి వెళ్లిపోయిన అతను.. రెండు రోజులు అయినా ఇంటికి తిరిగిరాలేదు. దీంతో కంగారుపడిపోయిన భార్య మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రేమ్ నగర్ పి బ్లాక్‌లో బానోతు శ్రీను అనే వ్యక్తి తన భార్య, కూతురుతో నివసిస్తున్నాడు. కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఎప్పటిలాగే ఈ నెల 23వ తేదీన కూడా కూలీ పని ముగించుకుని సాయంత్రం 7 గంటల ప్రాంతంలో బానోతు శ్రీను ఇంటికి వచ్చాడు. అయితే వచ్చేప్పుడు మద్యం సేవించి రావడంతో శ్రీను భార్య లలిత, కూతురు అతన్ని మందలించారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.